17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 06 ఏప్రిల్ 2024 | పేజీలు 12

# భగభగమంటున్న భానుడు

అల్లాడుతున్న ప్రజలు...
చలని పానియాలకు పెరిగిన డిమాండ్..
ఉదయం 10 గంటలకే నిర్మానుసంగా రోడ్లు



వెదురుకుప్పం, మేజర్ న్యూస్

రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు ఎండ తీవ్రతను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఏప్రిల్ నెలలో అనుకున్న ఉష్ణోగ్రత కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. దీంతో భానుడి తీవ్రతను భరించలేకుండా వృద్ధులు, మధ్య వయస్కులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలకల్లా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు రోడ్డు నుండి ఇళ్లకు చేరుకుంటున్నారు.

మిగతా 2 లో

ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు

## అప్రమత్తంగా నిర్వర్తించాలి

ఎన్నికల సమర్థవంత నిర్వహణకు పక్కా ప్రణాళిక, శిక్షణ, ఎన్నికల మార్గదర్శకాల అమలు మూల సూత్రాలు

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

**తిరుపతి, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులు, ఈఆర్ఓ, సహాయ రిటర్నింగ్ అధికారులు వారి విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కలిగి కార్యా చరణ ప్రణాళికలతో టైం లైన్ నిర్దేశించుకునీ తదనుగుణంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించగలమని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత నోడల్ అధికారులను, ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ నోడల్ అధికారులతో, ఈఆర్ఓ లతో కలిసి వారి కార్యాచరణపై, చేపట్టిన ఎన్నికల విధులపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహిస్తూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఆర్ఓ లకు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేసి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రతి నోడల్ అధికారి వారికి సంబంధించిన విధులకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, టైం లైన్ మేరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు సకాలంలో పూర్తి చేస్తూ అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు.తాను సుమారు నాలుగు ఎన్నికలలో పని చేసిన అనుభవం ఉందని, ఎప్పటికప్పుడు వచ్చే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

మిగతా 2 లో

ప్రశాంత వాతావరణంలో

## సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం

చిత్తూరు జిల్లా నూతన ఎస్పీ గా బాద్యతలు చేపట్టిన వి.ఎన్.మణికంఠ చందోలు



**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్.**
చిత్తూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తామని చిత్తూరు జిల్లా నూతన ఎస్పీ గా బాద్యతలు చేపట్టిన వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు. చిత్తూరు జిల్లా 67 వ ఎస్పీ గా వి.ఎన్. మణికంఠ చందోలు జిల్లా పోలీసు కార్యాలయం నందు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వి.ఎన్. మణికంఠ చందోలు 2018 వ బ్యాచ్ కు చెందిన ఐ పి ఎస్ ఆఫీసర్. గతంలో గ్రహడ్స్ విభాగంలో అసాల్ట్ కమాండెంట్ గా, నర్సీపట్నం ఏ.ఎస్.పి గా, శ్రీకాకుళం జిల్లా ఎస్ ఈ బి అదనపు ఎస్పీగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం విశాఖపట్నం సిటీ నా అండ్ ఆర్డర్ విభాగ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా లో ఎస్పీ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఎస్పీ గా ఇది మొదటి జిల్లా పదవీ భాధ్యతలు తీసుకున్న

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరిపించేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల ప్రణాలికలు సిద్ధం చేస్తాం అని తెలియజేసారు. జిల్లా పోలీసుల యందు వృత్తి నైపుణ్యత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రజల పట్ల పోలీసులపై నమ్మకాన్ని పెంచుతూ ప్రజలకు దగ్గర అయ్యేలా చేస్తామని, కమ్యూనిటీ పోలీసింగ్ ను బలపరుస్తామని ఈ సందర్భముగా ఎస్పీ తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ందరూ ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## తిరుమలలో ఘనంగా అన్నమయ్య వర్ధంతి

అన్నమయ్య సంకీర్తనలతో పులకించిన నారాయణగిరి

వివరాలు 2 లో



## షర్మిలా రెడ్డి గారు...
## శ్రీకాళహస్తి డాక్టర్ బత్తయ్య నాయుడుని మరిచారా?

మిగతా 2 లో

## ఎస్వీబీసి కార్యక్రమాలపై భక్తుల ప్రశంసలు

డయల్ యువర్ ఈవోలో భక్తులు



**తిరుమల, మేజర్‌న్యూస్**
తిరుమల నాదనీరాజనం వేదికపై టీటీడీ చేపట్టిన సుందరాకాండ, అయోధ్యకాండ, భగవద్గీత, గరుడ పురాణం పారాయణం వంటి ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్‌పై దేశవ్యాప్తంగా ఉన్న భక్తులు ప్రశంసల వర్షం కురిపించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్‌లో

మిగతా 2 లో

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

మిగతా 2 లో



నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

అణగారిన వర్గాల ఆశా జ్యోతి

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

జిల్లా నూతన కలెక్టర్ పవీణ్ కుమార్

మిగతా 2 లో



నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



## భగభగమంటున్న భానుడు

వ్యవసాయ రైతులు పొలాలను వీడి ఇంటి బాట పడుతున్నారు. ఉక్కపోతలు ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ తగిలే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అంటున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా పెరిగిపోవడంతో వృద్ధులు ఉపశమనం కోసం పదరాన్ని పాట్లు పడుతున్నారు. పచ్చని చెట్లు కింద సేద తీరాలంటే చెట్లు సైతం కనుమరుగైపోయాయని వృద్ధులు అంటున్నారు. గడచిన కాలాలే నయమని నిట్టూర్పు విడుస్తున్నారు. ఉక్కపోతలను తట్టుకోవడానికి పలువురు శీతల పానీయాల సెంటర్ లను ఆశ్రయిస్తున్నారు. మరి కొంతమంది పాత పద్ధతిలో గోలి సోడా, నన్నారు లాంటి వాటికి ప్రాధాన్యతనిచ్చి సేద తీర్చుకుంటున్నారు. ఎ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులకు వెళ్లే కూలీలు ఉదయం 10 గంటలకల్లా పనిచేయాలంటే సొమ్మ సిల్లి పోతున్నామని పలువురు కూలీలు అంటున్నారు. కూలి పని ముగించుకుని ఇంటి బాట పట్టడానికి శరీరం సహకరించడం లేదని ఎలువురు అంటు న్నారు. వేసవికాలం వచ్చిందంటే పలువురు చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. బాట సారులు, ప్ర జలు చలివేంద్రాల ద్వారా త్రాగునీటిని సేవించి దప్పికను తీర్చుకునేవారు. రాను రాను పరిస్థితులు మారిపోవడంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడంలో పలువురు అనాసక్తిని చూపుతున్నట్లు తెలుస్తో ంది. యువకులు దప్పికను తీర్చుకోవడానికి చల్ల టి పానీయాలు సేవించి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వడదెబ్బకు గురి కాకుండా ఆరో గ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవ సరం ఎంతైనా ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు పిట్టల్లాగా పడిపోయే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. ఎండల తీవ్ర ప్రభావాన్ని తట్టుకోవడానికి యంత్రాంగం సహాయ చర్యలు చేపట్టి పెద్ద ప్రమాదాలు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావి వర్గం భావిస్తోంది

### బాబూ జగ్జీవన్ రామ్‌కి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఘనంగా నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకుని శ్రీకాళహస్తి సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలని నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్ కోరారు. స్కౌట్ మాస్టర్ కె. ధనుష్. స్కౌట్ లీడర్లు విశ్వ, ముగ్ధశ్రీ, ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో ఘనంగా అన్నమయ్య వర్ధంతి



**తిరుమల మేజర్ న్యూస్,...** పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఊంజల్‌సేవలో నిర్వహించిన సప్తగిరి సంకీర్తనల గోష్టిగానంతో సప్తగిరిలు పులకించాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామిజీ అనుగ్రహభాషణం చేశారు. అన్నమయ్యకు, వారి ఆచార్యపీఠమైన అహోబిల మఠానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. అన్నమయ్య విద్యాభ్యాసం, వేదశాస్త్రాల అధ్యయనం ఇక్కడే సాగిందని చెప్పారు. అహోబిలం శ్రీ నరసింహస్వామివారి అనుగ్రహంతో శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు దీక్ష పొంది మంత్రోపదేశం పొందారని వివరించారు. ఈ మంత్రోపదేశంలోని 32 బీజాక్షరాలతో అన్నమయ్య 32 వేల సంకీర్తనలు రచించారన్నారు. గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం శ్రీవా రి అనుగ్రహం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా టీటీడీ అన్నమయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. అన్నమయ్య సంకీర్తనలను జన బహుళ య ంలోకి తీసుకువెళ్లడానికి మరింత మంది యువ కళాకారులు కృషి చేయాలని స్వామీజీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామీజీకి గరుడ పురాణం 1 మరియు 2 పుస్తక ప్రసాదాన్ని ఈవో ఎవి.ధర్మారెడ్డి అందించారు. త రువాత స్వామీజీకి శ్రీవారి ప్రసాదాలు ఈవో అందజే శారు.

అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ మాట్లాడుతూ సంకీర్తనలతో శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి మహోత్సవాలను తిరుమలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా దినము ద్వాదశి, సప్తగిరి సంకీర్తనల గోష్టిగానంలో భాగంగా "దినము ద్వాదశి నేడు..., భావములోన బాహ్యము నందును...., బ్రహ్మ కడిగిన పాదము..., ఎంత మాత్రమున ఎవ్వరు దలిచిన...., పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా..., కొండలలో నెలకొన్న కోనేటిరాయడు వాడు...., నారాయణతే నమో నమో., ముద్దుగారే యశోద ముంగిటి ముత్యము వీడు...." కీర్తనలను కళాకారులు రసరమ్యంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి మల్లికార్జున, హెల్త్ అధికారి డా.శ్రీదేవి, పేష్కార్ శ్రీహరి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు

# అప్రమత్తంగా నిర్వర్తించాలి

సిఈఓ కార్యాలయానికి పంపాల్సిన రోజువారి, వారాంతపు నివేదికల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మ్యాన్ పవర్ నోడల్ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి, మెటీరియల్, ట్రాన్స్ పోర్ట్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్, లా అండ్ ఆర్డర్, ఈవిఎం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్పెండిచర్, బ్యాలెట్ పేపర్స్, పోస్టల్ బ్యాలెట్, మీడియా, కమ్యూనికేషన్ ప్లాన్, ఎలెక్టోరల్ రోల్స్, ఓటరు హెల్ప్ లైన్, అబ్జర్వర్స్, మీడియా, సక్షం నోడల్ అధికారి తదితర విభాగాలలో నోడల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించబడిన అధికారులందరూ ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతగా అప్రమత్తంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల హ్యాండ్ బుక్ మేరకు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. త్వరలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రావడం జరుగుతుందని, ఎలక్టరల్ రోల్ సరఫరా, బ్యాలెట్ ప్రింటింగ్, వెహికల్స్ ప్రొక్యూర్మెంట్ ప్లాన్ వంటి అంశాలపై సిద్ధం చేసుకోవాలని, స్ట్రాంగ్ రూంలు సన్నద్ధతగా పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు ఏర్పాట్లు ఉండాలని, అబ్జర్వర్స్ ప్రోటోకాల్ అధికారి వారి విధులను నిర్వహించాల్సి ఉంటుంది అని అన్నారు. స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ఓటర్ టర్న్ ఔట్ గత సార్వత్రిక ఎన్నికలు 2019 లో తక్కువతో పోలింగ్ జరిగిన కేంద్రాల్లో పోలింగ్ కేంద్ర స్థాయి వరకు మరిన్ని ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు రూపకల్పన చేసి చేపట్టాలని స్వీప్ నోడల్ అధికారికి సూచించారు. ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు ఒకే రకమైన నివేదిక ఉండేలా పోలీస్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎప్పటికప్పుడు అమలు, వాటి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులను అందరూ నోడల్ అధికారులు అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈఆర్ఓ లు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు, త్రాగు నీరు, వెలుతురు తదితర కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరు అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని కోరారు.

తమ ఎన్నికల బాధ్యతలపై పూర్తి అవగాహన పెంచుకుని ఎన్నికలు సజావుగా జరిగే లా సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిర్వ హణ కొరకు చేపడుతున్న మంచి కార్యక్రమాల వివరాలను ప్రస్ఫుటంగా కనిపించేలా చూడాలని ఆదేశించారు. రిట ర్నింగ్ అధికారులు వారి కార్యాలయాల్లో పత్రిక, ఎలక్ట్రా నిక్ మీడియా, సోషల్ మీడియా పర్యవేక్షణ ఏర్పాట్లు చేసుకుని సమర్థవంతంగా పారదర్శక ఎన్నికలకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమర్థవంత నిర్వహ ణకు పక్కా ప్రణాళిక, శిక్షణ, ఎన్నికల మార్గదర్శకాల అమలు మూల సూత్రాలనీ తెలిపారు. సమన్వయంతో జి ల్లాలో సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ కంకణ బద్దులై పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, ఈఆర్ఓలు ధ్యానచంద్ర, అదితి సింగ్, నిషాంత్ రెడ్డి, నరసింహులు, రాంమోహన్, ఎలక్షన్ సెల్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్...** బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం డిఆర్ ఓ.బి.పుల్లయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, లతో కలసి భారత దేశ మాజీ ఉప ప్రధాని సమతా వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఈరోజు మనం బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో పొందుపరిచిన అంశాల తో మంచి ఆలోచనలతో ఎవరి సహకారం లేకుండా వెనుక బడిన కులం నుండి వచ్చిన వ్యక్తి 38 సంవత్సరాల వయ్యసులో నే కేంద్ర ప్రభుత్వం లో సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గా ను ఉప ప్రధాని మంత్రిగా పని చేయడం గొప్ప విషయమన్నారు. 2024 మే మాసంలో ఎన్నికల జరుగుతున్న దృష్ట్యా కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనే యువత కులాలు, మతాలు,పార్టీలు చూడకుండా, ప్రబోవాలికి లొంగకుండా బా ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు. చిత్తూరు మున్సిపల్ పరిధిలో ఓటింగ్ శాతం తక్కువుగా నమోదు అవుతుందని, ఈ సారి ఓటింగ్ శాతం కనీసం 90 శాతం అయ్యేలా అందరు ఓటు హక్కును వినియోగించుకోవలన్నారు. అంతకు ముందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ర్యాలీ యం ఎస్ ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, డిఎస్పీ రాజ గోపాల్ రెడ్డి,సి ఐ, ఎస్ఐలు, సాంఘిక సంక్షేమ మున్సిపల్ శాఖల సిబ్బంది మురిగేష్, నాగేశ్వరరావు, డివియంసి. సభ్యులు, బాబు,డేవిడ్,చెంగయ్య, దేవరాజులు, రాజ్ కుమార్, మునస్వామి, వరదరాజులు,దనంజయరావు, దామోదరం, రవి, మురగయ్య, దళిత, గిరిజన సంఘాల నాయకులు బాలికలు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ తో పాటు వివిధశాఖ అధికారులు, వివిధ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నేతలు, టీటీడీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులు అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకుని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బైరేగిపట్టడలోని జగ్జీవన్ పార్క్ లో ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కార్మిక మంత్రిగా అణగారిన వర్గాలు అభ్యినతుకు కృషి చేసి వారి జీవితాలలో వెలుగులు నింపిన ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ, సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, అధికారలు పాల్గొని నివాళుర్పించారు.

### గంగమ్మ ఆశీస్సులు అందుకున్న కలికిరి మురళిమోహన్



**ఐరాల,(మేజర్ న్యూస్)...** పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మ ండలం, మోటకంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయంను పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సందర్శించారు. మోటకంపల్లె గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న మురళిమోహన్ ను స్థానికులు దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయం వద్దకు చేరుకుని గంగమ్మను దర్శించి ఆశీస్సు లు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వా దం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మోటకంపల్లె గ్రామస్తులు పాల్గోన్నారు.

# షర్మిలా రెడ్డి గారు...శ్రీకాళహస్తి డాక్టర్ బత్తయ్య నాయుడుని మరిచారా?

### నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 114 మంది ఎమ్మెల్యేలు లిస్టులో చాలా మందికి అన్యాయం జరిగింది అని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ తెలిపింది, పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ తుడుచుకుని పోయింది కాంగ్రెస్ పార్టీలో సంపాదించుకున్న నాయకులందరూ పార్టీని విడిచి వెళ్లిపోయారు. అయినా ఉన్న సెకండ్ లీడర్లు పార్టీని నమ్ముకుని పార్టీ కోసం ఈ పది సంవత్సరాలు ఎన్నో కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో బతికించుకున్నారు. అయినా కొత్తగా పిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికైన వైఎస్ షర్మిల రెడ్డి పాతవారిని వదిలేసి కొత్త వారికి టికెట్లు కేటాయించడం చాలా బాధాకరం. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు కాంగ్రెస్ పార్టీకి గత 37 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు, బత్తయ్య నాయుడుని కాదని ఎవరో కొత్తవారికి టికెట్ ఇవ్వడం చాలా దారుణం, అసలు కాంగ్రెస్ పార్టీ అంటే తెలియదు, కాంగ్రెస్ పార్టీ జెండా పట్టలేదు, అసలు కాంగ్రెస్ జెండా అంటే ఎలా ఉంటుందో తెలియని వ్యక్తికి టికెట్ కేటాయించడం చాలా దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీ కేడర్ లేని వ్యక్తికి సీటు ఎలా కేటాఇచ్చారు, దీనికి పార్టీ అధిష్టానం సమాధానం చెప్పాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, లీడర్లు, కార్యకర్తలు అందరూ ప్రశ్నిస్తున్నారు.

## మొదటిపేజీతరువాయి....

### ఎస్వీబిసి కార్యక్రమాలపై భక్తుల ప్రశంసలు

శుక్రవారం జరిగిన డయల్‌యువర్ ఈవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు. విశాఖపట్నంకు చెందిన అన్నపూర్ణ మాట్లాడుతూ, టీటీడీ భక్తులకు అందిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు చాలా బాగున్నాయన్నారు. అందుకు ఈవో సమాదానం ఇస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి ప్రశంసలు మాకు, మా ఉద్యోగులందరికీ స్ఫూర్తిని కలిగిస్తాయని, మరింత ఉత్సాహంతో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అనేక దశాబ్దాలుగా ఛైర్మన్లు, ఈవోలు, జేఈవోలు, అధికారులు, ఉద్యోగులు యాత్రికులకు మెరుగైన సేవలను అందిం చడానికి చాలా కృషి చేశారన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన వెంకటేష్ మాట్లాడుతూ, గుజరాత్ రాష్ట్రంలో 120 ఏళ్ల పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఉందని, దానిని పునరుద్ధరించడానికి ఈవో సలహా కోరారు. అందుకు ఈవో సమాదానం ఇస్తూ, సాధారణంగా భక్తుల కోరిక మేరకు నూతన ఆలయాలు నిర్మించాలన్నా, పురాతన ఆలయాలు పునరుద్ధరించాలన్నా టీటీడీ అధికారుల బృందం ఆలయాన్ని సందర్శించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి శ్రీవాణి నిధులతో ఆలయాన్ని పునఃనిర్మిస్తుంద న్నారు. మంచిర్యాలకు చెందిన శ్రీకాంత్ మాట్లడుతూ, గతంలో తన విజ్ఞప్తికి స్పందించి గత ఏడాది డిసెంబరు నెలలో టీటీడీ అధికారుల బృందం శ్రీవారి ఆలయ నిర్మాణానికి తమ ప్రాంతాన్ని సందర్శించిందన్నారు. అయితే ఇప్పటి వరకు తనకు ఆలయ నిర్మాణ పురోగతిపై ఎలాంటి సమాచారం అందలేదన్నారు. అందుకు ఈవో స్పందిస్తూ, శ్రీవాణి ట్రస్టు ద్వారా గత మూడేళ్లలో 3600 ఆలయాలు నిర్మించామని, అందులో 1700 ఆలయాలు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. టీటీడీకి ప్రతిరోజూ ఆలయాల నిర్మాణాలకు సంబంధించి వేలాది అభ్యర్ధనలు వస్తున్నాయని, వాటిని పరిశీలించి నిర్మాణ ప్రక్రియ చేపడతామన్నరారు. ఈ క్రమంలో కొంత సమయం పడుతుందన్నారు. త్వరలో తమ అధికారులు ఆలయ పురోగతిపై సమాచారం అందిస్తారన్నారు. మరికొందరు భక్తులు శ్రీవారి సేవ, దాతలు, దివ్యాంగులు, వయో వృద్ధులు, సంవత్సరంలోపు చిన్న పిల్ల తల్లిదండ్రులకు వసతి, దర్శనాలు, కాషన్ డిపాజిట్ రీఫండ్ తదితర అంశాలకు సంబంధించి తమ తమ సూచనలు కూడా అందించారు.

### ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం లో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయ ంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు ఆలయం దర్శించుకున్న భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమ నాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## తెలుగుదేశం పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్‌లోకి వలసలు



వైయస్సార్ పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన సుమారు 40 తెలుగుదేశం పార్టీ కి చెందిన కుటుంబాలు శుక్రవారం మేఘనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో ఆది, ప్రభాకర్ రెడ్డి, సాయి, దుర్గాప్రసాద్, మోహన్, మునిరెడ్డి, రఘు, భాస్కర్, చెంచురెడ్డి, సోము, సహదేవరెడ్డి, నరేంద్ర ,వెంకటేష్, గణేష్, దనధర్మారెడ్డి, మునిరెడ్డి, చెంచుముని, శేఖర్,రాంబాబు, శేఖర్, నాగరాజు ,మునిశేఖర్, యుగంధర్, శివారెడ్డి, చెంచుముని రెడ్డి ,నాగిరెడ్డి,రామిరెడ్డి, రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, సీతారాం రెడ్డి, బికి రెడ్డి, కుమార్ రెడ్డి, రాజా, బాలాజీ, మునికృష్ణ, వెంకట్ రెడ్డి, గురువారెడ్డి, కృష్ణారెడ్డి, ఓబుల్ రెడ్డి, పాపమ్మ, శాంతమ్మ, మురళి తదితరులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ప్రజలకు అందజేస్తున్న జగనన్న పాలనకు ఆకర్షితులమై అలాగే శ్రీకాళహస్తిలో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మా వంతు సాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్ భాస్కర్, సర్పంచ్ సుజాత, సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంగాధరం,కొమ్మనుగుంట మోహన్, మని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



తెలుగుదేశం పార్టీలో చేరుతున్న నాయకులు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం, వేలంపాడు, బత్తలపల్లి గ్రామ వైసీపీ నాయకులు, యువత టీడీపీతీర్థం పుచ్చుకున్నారు, తెలుగుదేశం పార్టీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆహ్వానించారు, తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాజీ సర్పంచ్ పుల్లూరు మనోహర్ రెడ్డి, చిన్నయ్య, ధర్మయ్య, శేఖర్, యం వెంకటయ్య, మల్లవరం గురవయ్య, వెంకటసుబ్బయ్య, మునిరజ, మునెమ్మ మరియు 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.

### అంకాల పరమేశ్వరాలయంలో పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా నిఘాధికారి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** –రిజిస్టర్ లో సంతకాలు సంతకాలు చేసి ఉన్నారు. డాక్టర్లు వచ్చారా? మేల్ సూపర్వైజర్ ఎక్కడ! ఈరోజు వచ్చాడా! ఎఫ్ ఎన్ ఓ ఏది, ఫార్మసిస్టు లేదా వీరందరూ ఎక్కడ అంటూ స్టాఫ్ నర్స్ ని జిల్లా నిఘాధికారిని తేజేశ్వరి ప్రశ్నించారు. శుక్రవారం ఆమె సాయంత్రం 3– 55 నిమిషాలకు దొర వారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పీహెచ్సీ స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఈరోజు ప్రభుత్వ సెలవు దినం కాదే! వర్కింగ్ డే పి హెచ్ ఎన్, సి హెచ్ ఓ , మేల్ సూపర్వైజర్, ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎఫ్ ఎన్ ఓ, ఫార్మసిస్ట్ ఎక్కడకు వెళ్లారన్నారు. ఈరోజు పత్రికలో వచ్చిన అంధకారంలో ప్రభుత్వ ఆసుపత్రి అన్న వార్తపై వైద్యాధికారి స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన దానిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవసరమైన పనులను, వసతులను రోగి కళ్యాణి సమితి( హెచ్ డి ఎస్) నిధుల నుండి ఉపయోగించాలని తెలిపారు. పీహెచ్సీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనిసూచించారు. ఇకపై ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అభిప్రాయాన్ని వెల్లడించారు. అదేవిధంగా తడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలియజేశారు.



వివరాలను అడిగి తెలుసుకుంటున్న నిఘాధికారి

## సమాజాభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి



బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

### ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ విఎన్ బాబు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ అవిరళ కృషి చేశారని, నేటి యువత సమాజాభివృద్ధికి పాటుపడాలని ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్(ఫైనాన్స్) వి.ఎన్.బాబు అన్నారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విఎన్ బాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘకాలంపాటు దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించడం గొప్ప విషయమన్నారు. ఆయన కేంద్ర వ్యవసాయశాఖా మంత్రిగా కొనసాగిన సమయంలో దేశంలో ఆహార సమస్య పరిష్కారానికి అహర్నిశలూ కృషి చేశారన్నారు. అలాగే రక్షణ శాఖా మంత్రిగా వున్నపుడు బంగ్లాదేశ్ సమస్యను చాకచక్యంగా పరిష్కరించారని తెలిపారు. సంస్థ ఉద్యోగులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని, బాబూ జగ్జీవన్ రామ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నేటి యువత సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణ దేవి, కె. గురవయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, మురళి, రామచంద్ర రావు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందించిన వైద్య అధికారులు



ఆరోగ్య కేంద్రంలో లైట్లను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** –అంధకారంలో ప్రభుత్వ ఆసుపత్రి అన్న వార్త శీర్షిక "" నేటి దినపత్రిక సూర్య లో " శుక్రవారం ప్రచురితమైంది. ఈ వార్తకు రాత్రివేళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికారులు స్పందించి దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి సమాచారం ఇచ్చారు. వెంటనే డాక్టర్ చైతన్య అధికారుల ఆదేశాల మేరకు స్పందించారు. గేటు ప్రాంతం, లోపల ముఖద్వారం వద్ద విద్యుత్ దీపాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. పీహెచ్సీకి రాత్రి వేళ వచ్చే రోగులు ఏ సమస్యకు గురికాకూడదని వైద్యాధికారి తక్షణ చర్యలుగా చీకటి సమస్యను తొలగించి, వెలుగు కోసం విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి అటు రోగులకు, ఇటు డ్యూటీలో ఉన్న సిబ్బందికి సమస్య లేకుండా పరిష్కరించారు. ఈ ఏర్పాట్లలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, వెంకట య్య, అటెండర్ చందు అవసరమైన పనిముట్లు ఏర్పాటు చేసి సహకరించారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ గెలుపు కృషి చేయాలని వృద్ధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముస్లింలకు మిఠాయిలు పంపిణీ

### ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



ముస్లింలకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ, రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం శుక్రవారం మిఠాయిలు పంచిపెట్టారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముస్లింలకు జగన్ ప్రభుత్వం అండగా నిలబడ్డతీరును వివరించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పేద ముస్లింలకు అన్ని తానై నిలబడ్డ తీరును ఈ సందర్భంగా కొనియాడారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, జనార్దన్ రావు జే పవార్, ప్రత్యేక ఆహ్వానితుడు కంఠా ఉదయ్, రత్నం రెడ్డి, కిట్టు మేస్త్రీ, వడ్ల తంగల్ బాలాజీ ప్రసాద్, రెడ్డి, పటాన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో....**



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గొప్ప సంఘసం స్కర్త, మానవతావాది, అందరికీ ఆదర్శప్రాయుడు, బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అన్నారు. భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతినీ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు గొప్ప సంఘసంస్కర్త,మానవతావాది,ఆదర్శప్రా యుడు నిలిచి 30 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా విధులు నిర్వహి ంచి, భారత్ పాకిస్తాన్ యుద్ధ రక్షణ శాఖ మంత్రిగాస మర్ధవంతంగా పనిచేసే దేశానికి బాబు జగ్జీవన్ రామ్ సేవలందించారని కొనియాడారు.అదనపు ఎస్పి లు వెంకట్రావు పరిపాలన, శ్రీనివాస రావు ఏఆర్, డీఎస్పీ లు భాస్కర్ రెడ్డి ఎస్బి, రవీంద్ర రెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, ఎస్బి సీఐ శ్రీనివాసులు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆంఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి ఆధ్వర్యంలో....**



జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళిత సంక్షేమం కోసం అందరం కలిసి పోరాడాలని తిరుపతి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం బైరాగి పట్టెడలోని జగ్జీవన్ రామ్ పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, బండ్ల లక్ష్మీపతి రాయల్, పగడాల మురళి, రమేష్ రెడ్డి, జనసైనికులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో**



మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం బైరాగి పట్టెడలోని జగ్జీవన్ రామ్ పార్క్ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశ యాలను నెరవేర్చే బాధ్యత మనపై ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకోసం కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు గంగులయ్య, వెంకటరత్నం, సుబ్బయ్య, వాలముని, నాగరాజులకు మిఠాయిను తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీధర్ వర్మ, ఆర్ సి మునికృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట శంకర్ నారాయణ, నైనారు మహేష్ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, సింగంశెట్టి సుబ్బరామయ్య, రుద్రకోటి సదాశివం, మునిశేఖర్ రాయల్, బిజీ కే యాదవ్, ఆనంద యాదవ్, సత్తు మధుసూదన్ యాదవ్, రెడ్డప్ప నాయుడు, కొట్టే హేమంత్ రాయల్, శంభోల హరినాథ్ పాటకం వెంకటేష్, నరేష్, మేడుకుర్తి విశ్వనాథం, యశోద, శ్రీహరి నాయుడు, రవి, జస్వంత్, మనీ, అనిత, టిడిపి సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు,కార్య కర్తలు నివాళులర్పించినవారిలో ఉన్నా రు.

**టిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్.....**



తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, అసోసియేట్ అధ్యక్షులు మణికంఠ, సభ్యులు ధరణి కుమార్, అంకయ్య నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**టిటిడి జెఎసి ఆధ్వర్యంలో.....**

ఓటమి ఎరుగని నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని టిటిడి జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం టిటిడి జేఏసీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంజనేయులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేంద్రకార్మిక, రైల్వే శాఖ మంత్రిగా ఉన్నత పదవులు అధిరోహించి దళిత బడుగు బలహీన వర్గాల జీవితంలో వెలుగులు నింపిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. టిటిడి ఎస్సీ, ఎస్టీ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో.....**



బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బైరగి పట్టెడలోని ఆయన విగ్రహానికి రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్ రామ్ అవిరళ కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ అంచెలంచెలుగా ఎదిగి సుదీర్ఘంగా దేశ వ్యవహారాల్లో ప్రధాన పాత్ర పోషించడం గొప్ప విషయమన్నారు. బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్, పాటి బండ మురళి, తొండ మనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రభాకర్ నాయుడు, విద్వాన్ కస్పా పద్మనాభం నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**డాక్టర్ పరమశివన్ ఆధ్వర్యంలో...**



బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి డాక్టర్ పరమశివన్ ఆధ్వర్యంలో పూల మాలు వేసి ఘన నివాళులర్పించారు. కోమలేశ్వరి, చెన్నకేశవులు భాగ్యరాజు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

**మాదిగ మహాజన సంఘం ఆధ్వర్యంలో**



బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. వారి సేవలను కొనియాడుతూ స్మరించుకున్నారు. మునిరాజు,కాటయ్య,వాలమునీ నివాళులర్పించినవారిలోఉన్నా రు.

**జగ్జీవన్ రామ్‌కు సిపిఎం ఘన నివాళి....**



దేశంలో అనేక సంస్కరణలు సంక్షేమాలు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ప్రశంసించారు. జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మురళి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్తగా వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ప్రసిద్ధుడు బాబుజి అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు.అఖిలభారత అభ్యుదయ సంఘం జిల్లా కన్వీనర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ జి గురవయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య మాట్లాడుతూ దేశంలో జగ్జీవన్ రామ్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఎం, ఏఐటియుసి, ఏఐవైఎఫ్ నాయకులు కే రాధాకృష్ణ, రామకృష్ణ, డి రామచంద్రయ్య, నాగభూషణం, ఎన్ డి రవి, శ్రీరాములు, జింక నాగరాజు, శ్రీను, ప్రమీల అల్లా బక్షి, గోవిందస్వామి, కే వై రాజా, శివ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం పట్టణంలోనీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం దివంగత నేత బాబు జగ్జీవన్ రామ్ అలుపెరుగని కృషి చేసాడని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పం ఇంఛార్జి పి.ఎస్ మునిరత్నం, ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్,దళిత నాయకులు కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు.

### ఘనంగా నివాళులు అర్పించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**స్వాతంత్ర్య సమర యోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దార్శనికుడు బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో స్టాఫ్ క్వార్టర్స్ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. జోహార్ బాబూ జగ్జీవన్ రామ్ అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయ పోరాట యోధుడుగా, నిజమైన ప్రజాస్వామ్యవాదిగా రాణించారన్నారు. విద్యార్థి ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి అతి పిన్న వయస్సులో శాసన సభ్యుడిగా ప్రజా ఆశీస్సులు పొందారని, ప్రజా సేవకు సంకల్పించారని తెలియజేశారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక



పాత్ర పోషించారని, గాంధీజీ స్ఫూర్తితో శాసనోల్లంఘన ఉద్యమం, సత్యాగ్రహంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నిస్వార్ధంగా ప్రజలకు చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, డివిజన్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్, పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు నగరపలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్‌ను శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఆయన కార్యాలయంలో పుష్పగుచ్చాన్ని అందజేసి మర్యాదపూర్వ కంగా కలిశారు.



## ఆభరణాలతో ఆకట్టుకున్న భక్తుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమలకు శ్రీ వెంకటేశ్వరుని క్షణకాలం దర్శన భాగ్యం కోసం వచ్చిన భక్తులను క్యూలైన్ లో తనవైపు తిప్పుకునేలా చేశాడు ఓ భక్తుడు. అతను ధరించిన అభరణాలు చూసిన భక్తులు ఆకర్షితులు అయ్యారు. తిరుమలకు శుక్రవారం నాడు గుంటూరు జిల్లా నుంచి వచ్చి శ్రీవారిని దర్శనానికి వచ్చిన ఓభక్తుడిని చూసి ఒకింత ఆశ్చర్యానికి గురైయ్యారు. శ్రీవారి భక్తులు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో నివాసం ఉంటున్న గోల్డ్ మ్యాన్ గడ్డిపాటి సాంభశివరావు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. రెండు చేతుల్లో వేళ్లకు సరిసమానంగా చేతి ఉంగరులు ,రెండు చేతులకు భారీ కంకణాలు., మెడలో పెద్ద చైన్లతో పాటుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమతో కూడిన డాలర్ ను ధరించారు. 3 కేజీల బరువు గల బంగారు అభరణాలు ధరించి శ్రీవారిని దర్శించుకున్నారు.

## అన్నమయ్య విగ్రహానికి పాలాభిషేకం

**తిరుమల,మేజర్‌న్యూస్:**ఘనంగా శ్రీ తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతి తిరుమల లేపాక్షి సర్కిల్‌లో ఉన్న అన్నమయ్య విగ్రహానికి అభిషేకం చేస్తున్నటువంటి వంశీయులు తాళ్లపాక భంద్వాజ్, తాళ్లపాక హైగ్రీవ నారాయణ ఆచార్యులు, రాజేష్ ఉమా శంకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చంద్రగిరిలో వైకాపాకి ఊహించని ఎదురు దెబ్బ...

**- పాకాల జడ్పీటీసీతోపాటు పలువురు వైకాపా నేతలు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక...**



**చంద్రగిరి మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. పార్టీకి కంచుకోటగా ఉన్న పాకాల మండలంలో ఎదుటి దెబ్బ తగిలింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జడ్పిటిసి పద్మజ రెడ్డి తో పాటు పలువురు వైసీపీ నేతలు పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. వైసీపీ పార్టీని వీడిన జెడ్పీటీసీ నంగా పద్మజా, వైసీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంగా బాబు రెడ్డి, చంద్రగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముడిపల్లి సురేష్, సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త రమణ మూర్తి, పార్టీ నాయకులు నంగా నితిన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, విక్కీ, ప్రసన్నలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వెస్ట్ గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అయితే గురువారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పాకాల జెడ్పీటీసీ నంగా పద్మజా, నంగా బాబు రెడ్డి దంపతులు తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రకటించిన విషయం విధితమే. కష్టపడిన వారికి వైసీపీలో తగిన గుర్తింపు లేదని, ఎమ్మెల్యే పిఏలు, పిఆర్ఓ పెత్తనం ఎక్కువైందని విమర్శ జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి విమర్శించారు. ప్రోటోకాల్ కూడా పాటించకుండా అవమానిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 5 ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉత్సవ విగ్రహాల్లా ఉండలేకే వైసీపీకి గుడ్ బై చెప్పడం జరిగిందని తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మీడియాకు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా పాకాల జడ్పిటిసి గంగా పద్మజా రెడ్డి, నంగా బాబు రెడ్డి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో శపులివర్తి నాని'ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును కలిసిన వారిలో టీడీపీ సీనియర్ నేత కుమారా రాజా రెడ్డి, చంద్రగిరి మండలం పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఉన్నారు.

# సీఎం జగన్‌కు ఆత్మీయుల ఘన స్వాగతం

**- చంద్రశేఖర్, రాజేష్‌కు సీఎం జగన్ ఆత్మీయ పలకరింపు**



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేటలో జన సంద్రంగా మారిన "మేమంతా సిద్ధం"మహాసభకు విచ్చేసిన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి..ఎమ్మెల్యే సంజీవయ్య ఆధ్వర్యంలో ప్రముఖ కాంట్రాక్టర్.. మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురు వారం పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎలా ఉన్నావు. బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు. జగన్మోహన్ రెడ్డి ఆత్మీయ పలకరింపుతో యన్.సి.ఆర్ పులకరించారు. జగనన్న.. సంజీవన్న.. గెలుపుకు సైనికుని వలే తన వంతు కష్టపడి పనిచేస్తానని తెలిపారు. లక్షలాది మంది జనంతో మహాసముద్రాన్ని తలపించే "మేమంతా సిద్ధం" మహాసభను చూస్తే ప్రతిపక్షాల గుండెల్లో రైలు పరిగెస్తున్నాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గంలో సంజీవన్నను, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని ఆయన



ఆకాంక్షించారు.

**యువసేన అధ్యక్షుడు రాజేష్‌కు పలకరింపు:** అలాగే యువసేన అధ్యక్షుడు వైసిపి ట్రేడ్ యూనియన్ సెక్రటరీ పొట్లపూడి రాజేష్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. సీఎం రాజేష్‌ని ఎలా ఉన్నావు. బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు. జగన్మోహన్‌రెడ్డి ఆత్మీయ పలకరింపుతో సంజీవన్న యువసేన అధ్యక్షుడు ఎస్‌జె రాజేష్ ఆప్యాయంగా జగన్ చేయి పట్టుకొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న. నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సంజీవన్న గెలుపు కోసం సైనికుని వలే తన వంతు కష్టపడి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలి పారు. లక్షలాది మంది జనంతో మహాసముద్రాన్ని తలపించే "మేమంతా సిద్ధం" మహాసభను చూస్తే ప్రతిపక్షాల గుండెల్లో రైలు పరిగెస్తున్నాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గంలో సంజీవ న్నను,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని,భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని సీఎం జగన్ కి ఆయన తెలియజేశారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌ను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కలిశారు. జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

# ఈవీఎంలు భద్రపరచు స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**తిరుపతి మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పోలింగ్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచేందుకు తిరుపతి జిల్లా కేంద్రంలో ఈవిఎం స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల సన్నద్ధతపై ఎస్వీ జూనియర్ కాలేజి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ భవనాలలో ఏర్పాట్లను డిఆర్ఓ పెంచల కిషోర్ తో కలిసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్వీ జూనియర్ కాలేజి నందు సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి అసెంబ్లీ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గాల పోలింగ్ అయిన ఈవిఎం ల స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రంగా, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని ఇంజనీరింగ్ కాలేజీ నందు తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గాల పోలింగ్ అయిన ఈవిఎం ల స్ట్రాంగ్ రూం,



కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, భద్రత పకడ్బందీగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరి వెంట తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు ఉన్నారు.

# తిరుపతిలో వైకాపా ఖాళీ కావడం ఖాయం

**- వైసీపీ నుంచి జనసేనలోకి వలసలు**
**- జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్నికల రాకతో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి ప్రజలు వలస బాటపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నగర పరిధిలోని 48వ డివిజన్‌కు చెందిన వైసిపి గౌరవ అధ్యక్షులు బాలాజీ జనసేన పార్టీలో చేరారు. ఆయనతోపాటు 500 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. బాలాజీకి జనసేన కండువా కప్పి తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం రాఘవేంద్ర నగర్‌లో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రజల కోసం అండగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ సిగ్నన్ తలనొచ్చి జనసేన పార్టీలో వలసలు బాట పట్టారన్నారు. యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్నారనీ తెలిపారు. జీవకోనలోని మూడు డివిజన్లు లలో వైసిపి నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరారు. ప్రజలు జనసేనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని, కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జీవకోనలో మూడో డివిజన్లో పరిధిలో వైసీపీ నుంచి జనసేన చేరడంతో వైసిపి పూర్తిగా ఖాళీ అయిందన్నారు. జనసేన అభ్యర్థి శ్రీనివాసులు గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం గాజు గ్లాసుపై ఓటు వేసి అరణి శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపికి సంబంధించిన డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జీవకోన ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**- టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడని టిడిపి జనసేన బిజెపిల ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన పటానికి గుడిపాల మండల కేంద్రం వద్ద చిత్తూరు టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ ఘన నివాళి సమర్పించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ బడుగు బలహీన వర్గాలలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉందని ఒక తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే బడుగు బలహీన వర్గాలకు భద్రత సాధ్యమని తెలిపారు.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్



# బలిజ మహాసభ నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ బలిజ మహాసభ తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు బలిజ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వెలిశెట్టి శ్రీహరి రాయల్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నూతన కమిటీని ప్రకటించి కమిటీ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం తిరుపతి జిల్లా అధ్యక్షులు జొన్న వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు గడివేటి నారాయణరావు, కంటే పెంచలయ్య, జిల్లా యువజన కార్యదర్శి చిన్నంగారి గోపాలకృష్ణ, సత్యవేడు యువజన అధ్యక్షులు గోల్కొండ విక్రమ్ రాయల్ కు నియామక పత్రాలను అందజేశారు. వెలిశెట్టి శ్రీహరి రాయల్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో బలిజలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వైసిపి దగా చేసిందని విమర్శించారు. జనసేన, బిజెపి, తెలుగుదేశం కూటమి రాయలసీమలో రెండు సీట్లు బలిజలకు కేటాయించి ఆదరించిందన్నారు. ఎన్నికల్లో బలిజలకు పెద్దపెట్టవేసిన కూటమికి సంపూర్ణ మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను బలిజ మహా జనసేన కండువాలతో సత్కరించారు.

## జోరుగా వైసీపీ ప్రచారం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాచర్ల, అరుదురులో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పాల్గొనగా,చిన్న పాండూరు పంచాయతీలో, వైఎస్సార్సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం అందించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేయాలని,సత్యవేడు ఎమ్మెల్యే గా తనను,ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని నూకతోటి రాజేష్ ప్రజలను కోరారు.ఈ చిన పాండూరు ఉప సర్పంచ్ దేవళ్ళ మహేంద్ర,నాయుడు దయాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,మండల వైసీపీ జేసీఎస్ కన్వీనర్ చిన్న,దామోదర్ రెడ్డి,బిఎన్కే –ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మహిళా విభాగం మాధవిరెడ్డి, వినోద్,శివ యాదవ్,చంద్రరెడ్డి,బందిల సురేష్,శ్రీధర్ రెడ్డి, సుబ్బరామయ్య, గిరి, సురాజ్ ఆనంద్,హరి,శోభన్ యాదవ్, శిబి, తదితరులు, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బోయకొండలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో సంప్రదాయ బద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజ రెడ్డి మాట్లాడుతూ రాహు కాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయకొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజూ సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని, వారికి సులభంగా అమ్మవారి దర్శనం, మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం 200 మంది భక్తులకు అన్నప్రసాదం చేసే కార్యక్రమానికి నాంది పలికామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని, భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాతలు భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించామని, ఇందుకు విరాళాలు అందజేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకురాలి మృతి పట్ల మంత్రి సంతాపం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కేపి అగ్రహారం పంచాయతీకిచెందిన జాండ్ల పేట హరిజనవాడకు చెందిన ముద్దులయ్య కుమార్తె గత కొద్దికాలంగా కిడ్నీలు దెబ్బతినడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముద్దులయ్యను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# భానుప్రకాష్ అంతర్జాతీయ దళారి

**- తన ఉనికి చాటుకోవడం కోసమే భాను ప్రకాష్ నిరాధార ఆరోపణలు - వైసిపి యువజన విభాగం నేతలు విమర్శ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి అంతర్జాతీయ దళారి అని వైసిపి సేవాదళ్ నాయకుడు అరుణ్ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తన ఉనికిని చాటుకోవడం కోసం వినియోగించుకునే వ్యక్తి భాను అని, తన లేఖలను అధికారులు ఎవరైనా తిరస్కరిస్తే వెంటనే ప్రెస్ మీట్ పెట్టి వారిపై విమర్శలు చేయడం ఆయనకు పరిపాటి అన్నారు. టిటిడి బోర్డు సభ్యుడిగా పనిచేసిన భాను ప్రకాష్ ఆన్లైన్ టెండరింగ్ పై కూడా అవగాహన లేకుండా పోవడం విచారకరమన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా కమిషన్లు తీసుకునే భాను ప్రకాష్ కమిషన్ల గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నేతగా చెప్పుకునే భాను ప్రకాష్ ఏనాడైనా రాష్ట్ర ప్రయోజనాల కోసం, నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం కు వినతులు గాని, అడగడం గానీ చేశారా అని ప్రశ్నించారు. టెండర్లలో కమిషన్లు తీసుకున్నారన్నది పూర్తిగా అవాస్తవమని, నిరాహార ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉమ్మడి కూటమి అభ్యర్థిగా ఉన్న ఆరని శ్రీనివాసులు చేసిన భూకబ్జాకు ఒక మండల అధికారి బలైపోతే, అటువంటి వ్యక్తిని ప్యాకేజీ ముడుపులు అందుకుని కూటమి సమావేశంలో ప్రధాని మోడీతో పోల్చారన్నారు. ఇకనైనా భాను ప్రకాష్ నిరాధార ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి యువజన విభాగం నాయకులు పసుపులేటి సురేష్, అనిల్ రెడ్డి, కిరణ్ రాయల్, సతీష్ పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మీ విస్తృత ప్రచారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కృపా లక్ష్మి వెదురుకుప్పం మండలంలోని మాంబేడు సచివాలయం పరిధిలో పలు గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా గేరిగిదొన గ్రామం నుంచి తమ ప్రచార



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి

రథాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఎన్నికల ప్రచారంలో భాగంగా తన కుమార్తె కృపా లక్ష్మిని ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని కోరారు.ప్రతి గ్రామంలో కృపా లక్ష్మికి అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు కృపాలక్ష్మికి తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, రాష్ట్ర వైసీపీ కార్యదర్శులు బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, రాష్ట్ర ముదిరాజ్ సంఘ డైరెక్టర్ మాధవరావు, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు పేట ధనుంజయ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జిగిని మునికృష్ణారెడ్డి, మాంబేడు ఎంపీటీసీ సభ్యులు గుణశేఖర్, మాజీ ఎంపీటీసీ బండి రోసి రెడ్డి, వైసీపీ నాయకులు హేమ శేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో బీసీవై పార్టీ ప్రచారం ప్రారంభం. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌడేపల్లి మండలం 29 ఏ చింతమాకులపల్లి దిగువపల్లి వెంగళపల్లి పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేవై పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం యువత కోసం నిరుద్యోగుల కోసం మహిళల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం మా రామచంద్ర యాదవ్ ని జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే అందరు అభివృద్ధి కోసం కృషి చేస్తారు అన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఒక పాడి ఆవును పంపిణీ చేస్తామని మన రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టిన పార్టీ బీసీవై పార్టీ అని కొనియాడారు. గతంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. మాకు ఒక అవకాశం ఇస్తే పుంగనూరు నియోజకవర్గంలో ఎన్నడూ



లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం ఎన్నో పరిశ్రమలను తీసుకొని వచ్చి రాష్ట్రంలోనే పుంగనూరు నియోజకవర్గాన్ని నిదర్శనంగా ఉండేలా అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పార్టీ నాయకులు హరిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శివకుమార్, వెంకటేష్, కిరణ్, కుమ్మర గిరిబాబు, గంగరాజు, పాల రమేష్, సత్య,చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పూర్వ ప్రాథమిక దశ నుండి ప్రాథమిక దశలోకి , ప్రాథమిక కొన్నత డ్రెస్ లోకి విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ గ్రాడ్యువేషన్ డే ఉత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సుగుణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్ల అవగాహన కల్పిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఏదో సాధించాలని తపన పట్టుదల మొదలవుతుందని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల అడుగుజాడల్లో నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్చుకోవాలని చెప్పారు. శ్రీ చైతన్య టెక్నో పాఠశాలల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ జమీల్ భాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠశాల దశ ముఖ్యమైందని చెప్పారు ఈ దశలో తమ




లక్ష్యాలకు సంబంధించిన పునాదులను నిర్మించుకోవాలన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పాఠశాలలో ప్రవేశించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారి ప్రదర్శించిన భరతనాట్యం సూపర్ అల్లుడు విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇంచార్జ్ యాస్మిన్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రత్న ఏవో కిషోర్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

**- 14 కేంద్రాల్లో అర్ సెట్ పరీక్షలు,10 వేల మంది అభ్యర్థులు హాజరు**

**- కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైందని, మే 2 నుంచి 5 తేదీ వరకూ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ ఆర్ సెట్ 2023-24 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకూ, మధ్యాహ్నం 2: 30 గంటల నుంచీ 4:30 గంటల వరకూ రెండు దశలుగా పరీక్షలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 10వ తేదీ నుంచీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వెబ్ సైట్ నుంచీ హాల్ టికెట్లు పొందవచ్చని సూచించారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన 14 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 10 వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు ప్రొఫెసర్ దేవప్రసాదరాజు వివరించారు.

# రేపు పురోహితులకు ఉగాది పురస్కారాలు



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఈనెల తొమ్మిదవ తేదీ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రేపటి రోజు 7వ ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక వరదరాజ నగర్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు శ్రీ కపిలేశ్వర పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో పురోహితులకు ఉగాది పురస్కారాలు అందజేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ కపిలేశ్వర పురోహిత సేవా సంఘం అధికార ప్రతినిధి గుండా కరం విజయభాస్కర్ శర్మ తెలిపారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పౌరోహిత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పురోహితులకు ఉగాది పురస్కారాలు అందజేసే కార్యక్రమం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోందని అన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు డా: అన్నదానం అనిల్ కుమార్ శర్మ, ప్రధాన కార్యదర్శి డా: పారా విజయ్ కుమార్ శర్మ, గౌరవ సలహాదారు డా: సంస్కార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# చింత, తైలంతోపుకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న ఎల్లకుంట్ల వద్ద టి. నాగరాజుగౌడ్ టి. రాజేంద్రగౌడ్ ఇతరులుకు చెందిన తైలం చెట్లు, చింత చెట్లు కంచ అగ్ని ప్రమాదానికి గురైనాయి.ఈ అగ్ని ప్రమాదం నందు నష్టము సుమారు 50 వేల రూపాయల వరకు ఉండొచ్చు ఈ అగ్ని ప్రమాదానికి కారణం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బీడీ, సిగరెట్ తాగి అలాగే పారవేయడంతో తోపుకు అంటుకుని ప్రమాదం జరిగినట్లు అనుమానం వ్యక్తమౌతుంది. సమాచారం తెలిసిన వెంటనే పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. మంటలను అదుపు చేయడం వలన భారీ ప్రమాదం తప్పిందని అగ్ని మాపక శాఖ సిబ్బంది తెలిపారు.

# వైకాపాలో చేరిన టీడీపీ కార్యకర్తలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని డోర్నకంబాల పంచాయతీకి టీడీపీ నేతలు వైఎస్ఆర్సీపీలో చేరారు. శుక్రవారం తుమ్మల గుంట తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఇంత కాలం టిడిపిలో కొనసాగినా తగిన గుర్తింపు లేదని వారు వాపోయారు. కార్యకర్తకు తగిన గుర్తింపు వైఎస్ఆర్సీపీలో దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరువ చేయడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేస్తుంది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు అవుతుంది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లనున్నారని తెలియజేశారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో ప్రతాప్, రవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు యారాసి చంద్రశేఖర రెడ్డి, చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి, రామ తేజ రెడ్డి, ఐతేపల్లి కిషోర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తూర్పుకనుపూరులో ఘర్షణ

**ఒకరికి తీవ్రగాయాలు ఇద్దరికి వ్యక్తులకు స్వల్పగాయాలు**



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలం,తూర్పు కనుపూరు గ్రామంలో జాతర చివరిరోజు ముత్యాలమ్మ సన్నదిలో దర్శనానికి వెళ్ళే సమయంలో స్వల్ప విషయంలో చోటుచేసుకున్న విషయాన్ని మనసులో పెట్టుకొని,తన అనుచరులతో ఓబ్బాయి శివ కుమార్ అనే వ్యక్తిని తల మీద కొట్టి తీవ్రంగా గాయపరిచారు.గూడూరు ఏరియా ఆసుపత్రిలో ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సనిమిత్తం చెన్నైనగరానికి తరలించారు. ఇనుప రాడ్డుతో తలమీద కొట్టడంతో అదిక రక్తస్రావం జరిగింది.మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. చిల్లకూరు పోలీసుఅధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బోర్డు నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ పరీక్షలు జరిగి నెల తిరగకు ముందే ఫలితాలు విడుదల కాకుండా ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా విద్యార్థులను చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ సుభాన్ డిమాండ్ చేశారు. కేటీ రోడ్డు లోని నారాయణ జూనియర్ కళాశాల కార్పొరేట్ విద్యాసంస్థ ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ కళాశాలలో తరగతులను అడ్డుకొని విద్యార్థులను ఇంటికి పంపించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఇంటర్ బోర్డ్ సూచనలు ప్రకారం జూన్ వరకు ఎలాంటి కోచింగ్ లు, తరగతులు నిర్వహించరాదని స్పష్టంగా సూచనలు ఇచ్చారన్నారు. జీవోలు ఇచ్చిన కార్పొరేట్ విద్యాసంస్థలు లెక్కచేయకుండా ఇంటర్ సెకండియర్ తరగతులు అప్పుడే నిర్వహించి విద్యార్థులకు సెలవులు లేకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇన్ని జరుగుతున్న తిరుపతి ఆర్ఐఓ మాత్రం కళ్ళు మూసుకుని ఏమి తనకు తెలియనట్టు వ్యవహరిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆర్ఐవో స్పందించి నిబంధనలను పాటించని నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని నేను పక్షంలో ఎస్ఎఫ్ఐ తరగతులు అడ్డుకుంటుందని తేల్చి. చెప్పారు. దీనికి పూర్తి బాధ్యత ఆర్ఐఓ వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చైతు, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకి ఓటు వేసి బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి

**- బొజ్జల రిషితా రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, ఆమందూరు పంచాయతీ నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ - జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి ఆమందూరు పంచాయతీ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ప్రచారంలో బొజ్జల కుటుంబ సభ్యులు



# 30 కుటుంబాలు టీడీపీలో చేరిక

**డక్కిలి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంబులూరు పంచాయతీకి చెందిన సుమారు కుటుంబాలు టిడిపిలోకి రావడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు గంగోటి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వీరంతా పసుపు కండువాలు కప్పుకున్నారు. రోజురోజుకు టిడిపి బలం పెరుగుతుందని రాష్ట్రంలో వచ్చేది టిడిపి ఉమ్మడి ప్రభుత్వమేనన్నారు. ఈ సందర్భంగా పాయసం ప్రభాకర్, పాయసం కోటేశ్వరరావు, పూలు వెంకటేశ్వర్లు, కందల గురునాథం, గాలి సుబ్బయ్య, దాసరి హరిబాబు,లక్కాకుల కోటేశ్వరావు, ఆలూరు దాము మరికొందరు టిడిపిలోకి రావడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు పొలంరెడ్డి. కోటేశ్వర్ రెడ్డి, చెలికం. భాస్కర్ రెడ్డి, పాయసం గోపాలయ్య, పాయసం మునెయ్య, పొట్ట మునేయ్య, పోకూరు రమేష్ నాయుడు, పిపి చౌదరి పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**సోమల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో శుక్రవారం బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి వేడుకలను ఎంఆర్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాటూరి మురళి మాట్లాడుతూ 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో బెస్ట్ పార్లమెంటరీన్ గా ఉప ప్రధానమంత్రిగా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తిగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన ఏకైక వ్యక్తిగా అణగారిన వర్గాల కోసం ఎన్నో విధాలుగా హరిత విప్లవానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముగిలేశ్వర, ఎంఎస్పీ మండల అధ్యక్షులు పీ ప్రకాష్ ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రభు కుమార్ టి లక్ష్మీపతి రమణ, శ్రీరాములు ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది ప్రజా పాలన

**- ఎన్నికల ప్రచారంలో గాలి భానుప్రకాష్**



**పుత్తూరు, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో ప్రజా పాలన రాబోతున్నదని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పరిపాలిస్తారని గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరి మండలంలోని చింతల పట్టెడ పరిసర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలు ఇబ్బంది పడిన సమస్యలను తెలుసుకొని ఆయన స్పందించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలుగుదేశం జనసేన బిజెపి కలిసి రాష్ట్ర అభివృద్ధికి ముందడుగు వేస్తోందని ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు సహకరించి ప్రజా పాలన తీసుకురావడానికి ముందుండాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతోపాటు నాలుగు వేల రూపాయల పింఛను నేరుగా ఇంటి వద్దకే అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ఎందుకు ప్రతి ఒక్క పౌరుడు ప్రతి మహిళ అవతాతలు గుర్తించి జగన్కు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పవిత్ర రంజాన్ మాస సందర్భంగా పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 20,21వ వార్డుల నందు ముస్లిం మైనార్టీ సోదరులు " మసీద్-ఎ-అన్సార్ " వద్ద ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు"లో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అల్లా దీవెనలు అందరికీ చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చాన్మా కమల్, మున్నా,కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, షరీఫ్ పాల్గొన్నారు.





పెన్షన్‌కు వెళ్తూ మృతి చెందిన మురుగేష్ గౌడ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పిస్తున్న జీజేఎం

## ఇది ముమ్మాటికీ వైకాపా ప్రభుత్వం హత్యాకాండ

**టీడీపీ జన సేన డీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** వృద్ధాప్య పెన్షన్ కోసం సచివాలయానికి వెళ్తూ మార్గమధ్యంలో మృతి చెందిన గుడిపాల మండలం రామభద్రాపురం గ్రామపంచాయతీ చుక్కావారిపల్లి గ్రామానికి చెందిన వయోవృద్ధుడు మురుగేష్ గౌడ్ గురువారం వృద్ధాప్య పెన్షన్ కోసం చుక్కావారి పల్లి నుండి రామభద్రాపురం సచివాలయం నడిచి వెళ్లి వేసవి తాపానికి తట్టుకోలేక అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న చిత్తూరు నియోజకవర్గం టిడిపి జనసేన బీజేపీల ఉమ్మడి అభ్యర్థి గురుజాల జగన్ మోహన్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పెన్షన్లను వయోవృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందించడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చందడం కారణంగానే ఈ దుర్ఘటన సంభవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు, మాజీ సర్పంచ్ పయణి మాజీ ఎంపీటీసీలు షణ్ముగం, నాయకులు వరదరాజుల నాయుడు, గణపతి గౌడ్, గోవింద నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- నిత్యావసర సేవలందించే 33 విభాగాలవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాల్లో విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ఆయా విభాగాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో రాష్ట్రంలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి ఫారం 12 డి లను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు. ఇందుకోసం జిల్లాలో ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారి సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విభాగాలు. మెట్రో, రైల్వే రవాణా ప్రయాణికులు, సరుకు రవాణా సేవలు, పోలింగ్ రోజు కార్యకలాపాలను కవర్ చేయడానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ పొందిన మీడియా వ్యక్తులు, విద్యుత్ శాఖ, బీఎస్ఎన్ఎల్, పోస్టల్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆలిండియా రేడియో, రాష్ట్ర మిల్క్ యూనియన్, మిల్క్ కో.ఆపరేటివ్ సొసైటీలు, ఆరోగ్య శాఖ, ఫుడ్ కార్పొరేషన్ డిపార్ట్మెంట్, విమానయానం, రోడ్డు రవాణా సంస్థ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, అంబులెన్స్ సేవలు, షిప్పింగ్, ఫైర్ ఫోర్స్, జైళ్లు, ఎక్సైజ్ శాఖ, వాటర్ ఆథారిటీ, ట్రెజరీ సర్వీస్, అటవీశాఖ, సమా చార, ప్రజాసంబంధాల శాఖ, పోలీసు, పౌర రక్షణ, హోంగార్డులు, ఆహార పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాలు ఎనర్జీ, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, డిపార్ట్మెంట్ ఆఫ్ పీడబ్ల్యూడి, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్స్, విపత్తు నిర్వహణ శాఖలలో విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.



### తిరుపతి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్

**తిరుపతి మేజర్‌న్యూస్ :** గురువారం అర్ధరాత్రి అనంతరం ప్రవీణ్ కుమార్ తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా నూతన కలెక్టర్‌కి డిఆర్ఓ పెంచల కిషోర్, ఇతర అధికారులు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 14వ తేదీలోగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోండి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈ ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా ఈ నెల 14 లోగా ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటుతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా కలిపి జరుగుతున్నాయని, ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, మరికొద్ది రోజుల్లో నోటిపికేషన్ వెలువడి నామినేషన్ల పర్వం ప్రారంభం కానుందని, ఏప్రిల్ 1 నాటికి 18 సం. లు నిండిన ప్రతి యువత తమను ఓటరుగా నమోదుకు ఈ నెల ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అత్యంత విలువైన, అమూల్యమైన ఓటుహక్కును పొందడానికి ఈ అవకాశాన్ని మన ఎన్నికల కమిషన్ కల్పిస్తోందని అన్నారు. దేశంలో 18 సంవత్సరాలు దాటిన భారత పౌరులందరికీ మన భారత రాజ్యాంగం ఓటుహక్కు కల్పిస్తోందనీ తెలిపారు. కొత్తగా ఓటుహక్కు పొందడానికి,



అర్హత ఉన్నవారంతా ఈ నెల ఏప్రిల్14వ తేదీలోగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలనీ, వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకుంటారని, 18 ఏళ్లు నిండినవారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, http://voters.eci.gov.in ద్వారా, బిఎల్వో ద్వారా ఫారం 6లో దరఖాస్తు చేసుకోవచ్చని, కొత్తగా ఓటుహక్కు పొందినవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చనిపోయినవారు, ఆబ్‌సెంటీస్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డి జాబితాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు అందజేస్తారని అన్నారు. ఓటు హక్కు పొందిన యువతకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటువేసే అవకాశం లభిస్తుందనీ తెలిపారు. అర్హత ఉన్నవారంతా ఓటు హక్కు పొందడమే కాకుండా, ఎన్నికల్లో ఖచ్చితంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- ఐదుగురుకి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం



**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయితీ నెమ్మళ్లగుంటపల్లి గ్రామంలో ఇంటికి వెళ్లే దారికి సంబంధించిన వివాదంలో శుక్రవారం ఉదయం ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది, నెమళ్ళ గుంటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త బోడి రెడ్డి భాస్కర్ రెడ్డి, బోడి రెడ్డి ఉదయ్ కుమార్‌రెడ్డి సాఫ్ట్వేర్‌గా పనిచేస్తున్నారు. ఇతను అనుప్పలు పంచాయతీ గ్రూప్ అడ్మిన్‌గా కూడా ఉన్నారు వర్గీయులు కర్రలు, చేతబట్టి తమ ప్రత్యర్థి వర్గయులపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో ఐదుగురికి గాయాలయ్యాయి వీరిలో ఈశ్వరమ్మ , కొండా రెడ్డిల పరిస్థితి విషమంగా ఉంది, బాధితులను వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్ఐ నేను చూస్తా మీరు వెళ్ళండి అని సమాధానం చెప్పగా గ్రామస్తులు తిరిగి రావడం జరిగినది అయినా బాధితులకు పోలీసులు అండ కరువైందని ప్రజలు వాపోతున్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రశేఖరపురం వద్ద శుక్రవారం ఆడ జింక మృతి చెందింది. అటవీ శాఖ వారి వివరాల మేరకు కేశవరం, కొండుగుంట అడవుల నుండి జింక దాహార్తిని తీర్చుకోవడానికి చంద్రశేఖర పురం వచ్చింది ఆ జింకను కుక్కలు వెంబడించడంతో వాటి నుండి బయటపడేందుకు ప్రయత్నించే క్రమంలో అక్కడే ఉన్న ఇను ఫ్రెంచ్‌కు తగిలి పడిపోయింది. వెంటనే కుక్కలు దాడి చేయడంతో చనిపోయింది. చంద్రశేఖరపురం గ్రామస్తులు అటవీ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో వారు కొండుగుంట అడవుల్లోకి తీసుకెళ్లి జింకను ఖననం చేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# రాష్ట్రంలో వ్యవస్థలు నాశనం చేసిన జగన్

**రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచకాలు కట్టడికే కూటమి ఏర్పాటు....కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమన్వయంతో కృషి చేయాలి**

**అభ్యర్థులు గెలుపు కోసం ఇంటింటి ప్రచారానికి వెళ్లాలి ....టిడిపి బిజెపి జనసేన పార్లమెంటు స్థాయి సమావేశంలో నేతలు వెల్లడి**



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...జగన్ ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశాడని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ విమర్శించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టిడిపి బిజెపి జనసేన పార్లమెంటు స్థాయి ఉమ్మడి సమన్వయ సమావేశం శుక్రవారం ఓ ప్రవేటు హెూటల్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంటు లోని ఏడు నియోజ కవర్గాలకు సంబంధించిన జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ అజెండాలోని అంశాలను ఎన్నికల ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కొత్త ఓటర్ల నమోదు ఇతర ప్రాంతాల్లో నివసించే ఓటర్లను కలసి పోస్టల్ బ్యాలెట్లో ఓట్లు ఏ విధంగా ఓటింగ్ చేసుకోవాలి, భారీ బహిరంగ సభ ఏర్పాటుచెయ్యి కావాల్సిన సన్నాహకాలు సామాజిక మధ్యమాల్లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎలా ప్రచారం చేయాలని, మేనిఫెస్టో వివరాలపై సలహాలు చూసింది ఇవ్వాలని కోరారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ కుటుంబం నుంచి వచ్చిన జగన్ కు అదే బుద్ధులు ఉన్నాయని, ప్రజలందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి అధికారంలో ఎమ్మెల్యేలు ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. అలాగే టిటిడిలోని నిధులను కూడా దుర్వినియోగంకి పాల్పడ్డారని మండిపడ్డారు. శ్రీకాళహస్తి ఆలయ పవిత్రతను వైసిపి దెబ్బతీసిందని,ధర్మారెడ్డి పై అనేక ఆరోపణలు ఉన్నాయనిధర్మారెడ్డిని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.వైసిపి పార్టీకి కొమ్ము కాస్తున్న ప్రభుత్వ అధికారులపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టి వారిని తప్పించాలని విజ్ఞప్తి చేశారు.టిడిఆర్ బ్రాండ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎమ్మెల్యేల ప్రోత్సాహంతో ఇసుక దోపిడీ ఎలా చేర్చుగా చేపడుతున్నారని కట్టడికి చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో అందరి సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుపతి ఎంపీ వరప్రసాద్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను గెలిపించుకోవాలని నాయకులకు సూచించారు.%దీ%ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా పోలీస్టేషన్లకు పిలిచి బెదిరిస్తున్నారు. పోలీసులు వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు దీనిపై ఎలక్షన్ కమిషన్ కు నేతలు ఫిర్యాదు చేయాలని సూచించారు. తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలో ఉంటే ప్రజాస్వామ్యం బ్రతకనివ్వరని, కేంద్రంలోని మోడీ నాయకత్వంలో ఏర్పాటు అయిన ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థులను తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని అసెంబ్లీ అభ్యర్థులను పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. జగన్ రెడ్డి అరాచకాలను కట్టడి చేయడానికి బిజెపి పార్టీ అది నాయకత్వం కూటమి ఏర్పాటుకు సహకరించి వైసిపి అవినీతి అరాచకాలను అడ్డుకట్టు వేయాలని, లేకుంటే రాష్ట్రంలో భవిష్యత్తు అధోగతి పాలు అవుతుందన్నారు. బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి ప్రజలందరూ కూడా జేజేలు పలుకుతున్నారని, మనమందరం కలిసికట్టుగా పోల్ మేనేజ్మెంట్ చేసుకుంటే విజయం మనదేనని తెలియజే శారు. జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులైన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వంప్రసాద్, తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలుపుకు ప్రతి ఒక్క నాయకుడు ఇంటింటికి ప్రచారం చేపట్టి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని,అలాగే కమలం గుర్తు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఎన్డీఏ కూటమిలోని మేనిఫెస్టోలో ఉన్న వాటితో పాటు అభ్యర్థుల మూడు పార్టీల నాయకులు కరపత్రాలను ప్రచురించి ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు.సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గానికి అభ్యర్థిని ఎంపిక చేసి నాటు నుంచి జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గంలో విస్తృతంగా తిరిగి ప్రచారం చేస్తున్నారని అదేవిధంగా ఓటమిలోని పార్టీలు కూడా ప్రచారం చేయాలన్నారు. ఫోటో మీ అభ్యర్థులు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ సమయం తక్కువ ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల్లో కలిసికట్టుగా ఐక్యంగా మూడు పార్టీల అధినేతలు తిరుపతి నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో కార్యకర్తలను సమావేశపరిచి చంద్రబాబు పవన్ మోడీ ఆశయాల అనుగుణంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్నికలలో అఖండ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి బూతులో కూడా పోల్ మేనేజ్మెంట్ నిర్వహించుకునే ప్రయత్నాలు చేయాలని, వాటికి తగిన సరైన నాయకులను కార్యకర్తలను ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలని తెలియజేశారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూమూడు పార్టీ నాయకులు కలిసి కోఆర్డినేషన్ చేసుకుని ఒక వాట్సాప్ గ్రూప్ ను క్రియేట్ చేసుకుని ద్వారా ఏ కార్యక్రమానికైనా సమాచారం అందించుకొని పనిచేయాలని కోరారు. ఎక్కువసార్లు మీటింగ్ పెట్టే దానివల్ల ఫీల్డ్ లెవల్లో ప్రచారానికి సమయం చాలడం లేదని తెలియజేశారు. పార్లమెంట్ అభ్యర్థి ప్రచారానికి రావడానికి ముందుగా నియోజకవర్గంలోని నాయకులకు సమాచారం అందిస్తే బాగుంటుందని నా అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వారు డబ్బులతో ఎలక్షన్ జరపడానికి ప్రయత్నిస్తున్నారు. కాబట్టి ఎన్నికల కమిషన్ అధికారులు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న అధికారులను బదిలీలు చేయడానికి తప్పనిసరిగా మనం ఎలక్షన్ కమిషన్ పై ఒత్తిడి తేవాలన్నారు. కొంతమంది అధికారులను మారుస్తున్నారని కానీ ఇంకా చాలామంది కొనసాగుతూనే ఉన్నారు. ప్రచారంలో మూడు పార్టీల జెండాలుతో కచ్చితంగా ప్రచారం చేపట్టాలన్నారు. మూడు పార్టీల నాయకులు కలిశారు కానీ నాయకులు మనుషులు ఇంకా కలవలేదని అధికార పార్టీ ఓటమి భయం పట్టుకుని రకరకాలుగా మాట్లాడుకుంటున్నారన్నారు. మూడు పార్టీల నాయకులు తిరుపతి పార్లమెంటు పరిధిలో ప్రచారానికి రావాలని ఆహ్వానించాలన్నారు. సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్,శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి, తిరుపతి జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, సత్యవేడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆదిమలం, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి నీలం కిరణ్ కుమార్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బి సురేష్ కుమార్, జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్, జనసేన పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ జి వెంకటేశ్వర్ తో పాటు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు అన్ని విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## తేదేపా అధికారంలోకి రాగానే అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తాం

**వేనాటి సతీష్ రెడ్డి వెల్లడి**



**దొరవారిసత్రం మేజర్ న్యూస్...**మాపై నమ్మిక ఉంచి ఉమ్మడి పార్టీల అభ్యర్థి నెలవల విజయశ్రీని ఆదరించి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చురు గ్రామంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అభ్యర్థిని గెలిపించి, చంద్రబాబు ముఖ్యమంత్రిచేయాలని కోరారు. మీ విలువైన ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని ఓటర్లకు సూచించారు. ఈ గ్రామంలో మన పార్టీ పాలనలో చేసిన అభివృద్ధి తప్ప మరేమీ కనిపించడం లేదన్నారు. వైయస్సార్ పార్టీ పాలనలో 10 ఏళ్లు ప్రజా ప్రతినిధిగా కొనసాగిన కిలివేటి సంజీవయ్య ప్రచారానికి వస్తే ఈ గ్రామానికి ఏ పని చేశారని నిలదీయండి అంటూ ఆ గ్రామస్తులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పాలనలోకి వస్తే అన్ని మౌలిక వస్తువులకు అవకాశం ఉంటుందన్నారు. ఆగిపోయిన సీసీ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అభ్యర్థి ప్రచార కార్యక్రమానికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసారత్నం, మండల పార్టీ అధ్యక్షులు వేమశాన శ్రీనివాసులు నాయుడు, ఆ గ్రామ పార్టీ నాయకుడు పామంజి. శ్రీనివాసులు, మహిళా నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## బూతు కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి



**గూడూరు, మేజర్ న్యూస్...**సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లను గుర్తింపు తీసుకురావడంలో బూతు కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని వైసిపి సీనియర్ నాయకుడు చేవూరు విజయ మోహన్ రెడ్డి సూచించారు. నియోజకవర్గం వైసిపి పార్టీ కార్యాలయంలో చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల జేసీయస్ కోఆర్డినేటర్స్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బూతు కమిటీలు పార్టీ గెలుపు కోసం దిశ నిర్దేశం చేయటం మరియు బూత్ కమిటల నిర్యాహణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కె రాఘవరెడ్డి, మోహ్బాన్ బాషా, సి రాజశేఖర్, వై సుధాకర్ నాయుడు, ఎస్ శ్రీహరి, వి మనోజ్ రెడ్డి, సనత్ కుమార్, కాంద్ర నారాయరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



**కోట, మేజర్ న్యూస్...** మండల పరిధిలోని కోట మూడు గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేసి పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. ఈ సందర్భం గా వాలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మమ్ములను వాలంటీర్లుగా నియమించి 5 వేల రూపాయలు గౌరవేతనం ఇవ్వడం జరిగిందన్నారు.తమను ఉద్దేశ పూర్వకంగా విధుల నుండి తప్పించడంతో మనస్థాపం చెంది స్వచ్ఛందంగా మేము ముకుమ్మడి రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

## జగనన్న సంక్షేమ పథకాలను అనుభవిస్తున్నాం

**రోజమ్మ చేస్తున్న అభివృద్ధినీ చూశాం.. అందుకే వైసిపిలో చేరుతున్నాం**

**వైసిపిలో చేరిన తామరపాకం టిడిపి నాయకులు**



పుత్తూరు, మేజర్ న్యూస్:నగరి మండలం తామరపాకం సచివాలయ పరిధిలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, సర్పంచ్గా టీడీపీ మద్దతుదారు గెలిచిన పంచాయతీనే అయినా వివక్ష లేకుండా మంత్రి రోజమ్మ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టారని ఆప్రాంత టిడిపి నాయకులు పేర్కొన్నారు. వివక్షత లేకుండా పనిచేస్తున్న రోజమ్మకు, వైసిపి పార్టీకి అండగా ఉండాలని టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామంటూ దామరపాకం పంచాయతీలోని దళితవాడకు చెందిన టీడీపీ నాయకులు 4వ వార్డు మెంబరు ప్రమీల, రామారావు, గోవింద, చిన్న, రాజా, విక్రమ్ వీరితో పాటు వీరి అనుచరులు శుక్రవారం రోజమ్మ సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకు న్నారు. స్థానిక వైఎస్సార్సీపీ నాయకుడు డేనియల్ ఆధ్వర్యంలో మంత్రి ఆర్కే రోజా నివాస కార్యాలయం వద్దకు విచ్చేసిన వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరగా మంత్రి కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ టీడీపీ గెలిచిన పంచాయతీనే అయినా ఎలాంటి పక్షపాతం చూపక మంత్రి ఆర్కేరోజా దళితవాడలోని వీధులకు సిమెంటు రోడ్లు వేశారని, దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించారని అన్నారు.అంతే కాకుం డా రూ. కోటి వ్యయంతో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ మాకు సమీపంగానే నిర్మించా రని, మా ఊరి పాఠశాల బాగుపడిందని అన్నారు. ఇంతగా అభివృద్ధి పనులు చేసిన పార్టీకే పనిచేయాలని నిర్ణయించుకు న్నా మని పార్టీలో చేరుతున్నామని అన్నారు. మంత్రి ఆర్కేరో జా మాట్లాడుతూ మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో దామరపాకం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సోమనాథ్, హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ భార్గవి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, వైస్ఎంపీపీ కన్నియప్ప తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం ఖాతాదారులకు శాపం



**శ్రీకాళహస్తిమేజర్ న్యూస్:** పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోవనూరు బ్రాంచ్ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం. ఖాతాదారులకు శాపంగా మారుతోంది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన కే .మంజుల ఏప్రిల్ 4వ తేదీ గురువారం తమ కుటుంబ అవసరాల నిమిత్తం తన వద్దనున్న 216 గ్రాముల బంగారు నగలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోవనూరు బ్రాంచ్ నందు తాకట్టు పెట్టింది . అందుకోసం బ్యాంక్ అధికారులు రూ 8.50 లక్షలు నగదును బ్యాంకులోని 2వ కౌంటర్ నుండి లబ్ధిదారులు మంజుల కు అందించారు . బ్యాంకు అధికారులు అందించిన నగదులో రూ 500 ల షీల్డ్ కట్టలు 16 మరియు రూ 100 ల షీల్డ్ కట్టలు 5 ఇచ్చారు . ఈ మొత్తాన్ని కూడా సదరు క్యాషియర్ మిషన్ ద్వారా లెక్క చేయకుండానే లబ్ధిదారులకు ఇచ్చేశారు . ఆ నగదును ఇంటికి తీసుకెళ్లి లెక్కచేయగా .రూ 500 ల నోట్ల కట్టల్లోని 5 కట్టల్లో రూ 1500 లు చొప్పున తక్కువగా వచ్చింది . ఈ విషయాన్ని బ్యాంక్ అధికారులకు తెలియజేయుటకు మరుసటి రోజే 5వ తేది నగదు తక్కువ వచ్చిన రెండు కట్టలు బ్యాంకుకు తీసుకువెళ్లి బ్యాంక్ అధికారుల సమక్షంలో లెక్కచేయగా రూ 1500 చొప్పున తక్కువ వచ్చినట్లు బ్యాంకు అధికారులు కూడా గుర్తించారు . ఇలా మొత్తం 5 కట్టల్లో రూ 7500 లు లబ్ధిదారులు నష్టపోయారు . అయినప్పటికీ బ్యాంక్ అధికారులకు ఏమాత్రం కనికరం లేకుండా పోగా తమ సిబ్బంది తప్పిదాన్ని కప్పిపుచ్చుకుంటూ లబ్ధిదారులదే తప్పు అని బుకాయిస్తున్నారు . పైగా పోలీసులకు వెళ్లి ఫిర్యాదు చేసుకోండి అంటూ బ్యాంకు మేనేజరు లబ్ధిదారులతో చెప్పడం కొసమేరుపు. దీంతో ఏమి చేయాలో తోచక లబ్ధిదారులు బోరున విలపిస్తున్నారు . ఇలాంటి సంఘటనలు శ్రీకాళహస్తి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ లో కూడా జరిగినట్లు తెలిసింది . అయితే లబ్ధిదారుడు బ్యాంకు లోనే లెక్క పెట్టుకోవడంతో తక్కువ వచ్చిన నగదును తిరిగి లబ్ధిదారులకు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భరత్ రెడ్డి

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** కారకొల్లు గ్రామానికి చెందిన వెంకటరమణ లక్ష్మమ్మల కుమార్తె లలిత ,కే వి బి పురం మండలం పెరిమిదేశం గ్రామానికి చెందిన కృష్ణయ్య అమ్ములు లా కుమారుడు గోవర్ధన్ వివాహానికి హాజరై గోవర్ధన్ లలిత నూతన వధూవరుల ను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవ గుంట భరత్ రెడ్డి శుక్రవారం ఆశీర్వదించారు.



## జగనన్న పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

### వైస్ ఎంపీపీ ప్రభాకర





**సోమల,మేజర్ న్యూస్:** జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని వైస్ ఎంపీపీ ప్రభాకర, సోమల - 2 మాజీ ఎంపీటీసీ సభ్యులు రమణయ్య,మాజీ సర్పంచ్ శ్రీరాములు,జిల్లా పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి తాతమల్లయ్య అ న్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని చెన్నయ్య గారిపల్లె,మఠంగొల్లపల్లె,హరిజనవాడ గ్రామాలలో పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజం పేట పార్లమెంట్ (ఎ ంపీ) అభ్యర్థి గా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా 8 వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షే మాన్ని చేరువ చేసిన జగనన్న ప్రభుత్వానికి త్వరలో జరిగే ఎన్నికలలో అండగా నిలబడాలని కోరారు.ప్రతి నెల ఒకటో తేదిన వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేపడుతు ండగా టీడీపీ నాయకులు కుట్రతో అడ్డు కున్నారని విమ ర్శించారు.పేద కుటు ంబాల ఆర్థికాభి వృద్ధికి కరోనా సమయ ంలోనూ వెరవకు ండా నవరత్నాలు, ఇతర సంక్షేమ పథకా లను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతు ందన్నారు.2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేర్చారని తెలిపా రు.మే 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఒకటి అసెంబ్లీ అభ్యర్థికి, మ రోకటి ఎ ంపీ అభ్యర్థికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో వైఎ స్సార్ సీపీ అభ్యర్థులను గెలి పించాలని కోరారు. సర్ప ంచ్ రాజేశ్వరి ,సింగిల్ విం డో మాజీ చైర్మన్ మొగి ళప్పగారి శ్రీనివా సులు, నియో జకవర్గ సోష ల్ మిడీ యా కన్వీనర్ షేక్ బాషా,మాజీ ఎంపీటీసీ వస ంతమ్మ,వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ ఆర్ రాజారెడ్డి నేతలు అడుసుపల్లె సురేం ద్ర,వెంకట రమణ,రా ంబా బు ,కుమార్ రాజ,ఆటో ప్రసాద్, షావ లీ,గన్నా పురు షోత్తం, శ్రీకాంత్,కాలనీ శ్రీ రాములు, చెన్నకేశవులు (కేసీ),ముబా రక్, రమణ,ఆటో మునిరాజ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ నిబంధనలు అందరూ పాటించాలి... ఎస్సై రవిబాబు

**ఓజిలి మేజర్ న్యూస్ ...**ప్రస్తుతం జరుగునున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందువలన ఆ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని ఓజిలి నిలయ అధికారి రవిబాబు ప్రజలకు సూచించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన ఓజీలి ఎస్సీ కాలనీలో ఆయన విలేజ్ విజిట్ లో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 16 నుండి జూన్ 16 వరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ వ్యక్తిగత వాహనాలు, ఇళ్లపై ఎటువంటి పార్టీ గుర్తులు జెండాలు స్టిక్కర్లు ఉంచకూడదని, అలా ఉంచితే వారి పైనే కాకుండా వాహనాలపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్షన్లు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా గొడవలు పడడం వంటి వాటిని మానుకోవాలన్నారు. మీకు నచ్చిన వారికి మీరు ఓటు వేసుకునే హక్కు మీకు ఉందని, స్వేచ్ఛగా మీ హక్కును మీరు ఉపయోగించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు కచ్చితంగా ఎప్పటికైనా శిక్షార్హులవుతారన్నారు . ఇంకా సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలకు పాల్పడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రుల్లో దొంగతనాలు ఎక్కువ జరుగుతాయని, మీకు ఎవరిపైనైనా అనుమానం కలిగితే వెంటనే తనకు సమాచారం అందించాలన్నారు. చీటీలు, దీపావళి ఆఫర్లు వంటి వాటికి ఆకర్షితులు కాకుండా మీ నగదును కాపాడుకోవాల్సిన బాధ్యత మీదేనన్నారు. ప్రస్తుతం క్రికెట్ సీజన్ జరుగుతున్న నేపథ్యంలో మీ పిల్లలు బెట్టింగులు తదితర వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులు గమనించాలన్నారు. చిన్న



వయసు కలిగిన ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అలా చేస్తే చేసిన వారు వారికి అండగా నిలిచిన పెద్దలు శిక్ష అర్హులవుతారన్నారు. ముఖ్యంగా ఎలక్షన్ కోడ్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని మరోసారి గుర్తు చేశారు. ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

## ముస్లింల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి



**రేణిగుంట మేజర్ న్యూస్:** ముస్లింల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని శ్రీ కాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకుని రేణిగుంట పట్టణ శివారులోని షాది మహాలులో శుక్రవారం రాత్రి ముస్లింలకు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, అయన సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ సంక్షేమ పథకాలకు చరమగీతం పాడారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే పూర్వపు సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నేతలు రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి , రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, టీడీపి నాయకులు ఎంజీ రెడ్డి , రెడ్డి సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి కొరియర్ రవి, పలువురు మండల టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రేత అరెస్ట్



**కోట, మేజర్ న్యూస్ ...**కోట మండల పరిధిలోని ప్రకాశం కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న తోటకూర మునిరత్నం ను శుక్రవారం ఎస్సై నాగబాబు అరెస్ట్ చేశారు. ఈయన నుంచి 50 క్వార్టర్ మందు సీసాలు, ఒక బైకును స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశారు.

## యువ ఓటర్ల చైతన్యం కోసం షార్ట్ ఫిలిం పోటీలు

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి మేజర్ న్యూస్:** జిల్లాలో యువ ఓటర్లను చైతన్యం చేసేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా షార్ట్ ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.వీడియో నిడివి గరిష్టంగా 100 సెకండ్లు మించరాదని, ఓటు విలువ తెలియచేసేలా, నిజాయితీగా ఓటువేయడంపై మరియు జిల్లాలో ఓటు టర్న్ ఔట్ శాతం పెరిగేందుకు సూచనలతో వీడియోను రూపొందించాలని తెలియజేసారు. ఈ పోటీలో పాల్గొనే వారు తిరుపతి జిల్లా వాస్తవ్యులుగా ఉండాలని , వీడియోలు ఎన్నికల నియమావళి మరియు కాపీ రైట్స్ యాక్ట్ అనుగుణంగా రూపొందించాలని తెలియజేసారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఏప్రిల్ 20 2024 ఆఖరి తేదీ అని, మరిన్ని వివరాలకు 944003204 9440573537 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్వో పెంచల కిషోర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మురళీకృష్ణ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మత సామర స్యానికి ప్రతీక రంజాన్ పండుగ పురస్కరించుకొని శుక్రవారం ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, అయన సతీమణి బోజ్జల రిషిత రెడ్డి శుక్రవారం రేణిగుంట పట్టణంలో షాదీమాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పత్రిక పాదంలో పాల్గొని అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఈ ఇఫ్తార్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గతంలో టీడీపి నాయకులు నారా చంద్రబాబు నాయుడు ముస్లింమ్ సోదరులకు రంజాన్ తోఫా అందించిన ఘనత టీడీపి ప్రభుత్వానికి దక్కుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, టీడీపి నాయకులు ఎంజీ రెడ్డి , రెడ్డి సంఘం అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి కొరియర్ రవి, పలువురు మండల టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబూ జగజీవన్ రామ్ జయంతి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని అంబేద్కర్ భవనంలో బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డప్ప స్టేట్ వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి చెల్లం ఆనంద ప్రకాష్ అదేవిధంగా స్టేట్ వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు పొదలపల్లి రమణ సోమల తాత మల్లయ్య చిన్నరాయుడు శ్రీరాములు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మధిర జలంధర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజీవయ్య.

**నాయుడుపేట మేజర్‌న్యూస్ :** నాయుడుపేట చెందిన వ్యాపారావేత్త మధిర జలంధర్ గత కొంతకాలంగా క్రితం హార్ట్ ఎటాక్ వచ్చి సర్జీరు చేసుకొన్నారు. ఆయన ఇటీవలే ఆసుపత్రి నుంచి వచ్చినారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణ రెడ్డి కౌన్సిలర్లు పాపరెడ్డి. చంద్ర రెడ్డి, లతో గాందిపార్క్ సమీపంలో ఉన్న లోటస్ అపార్టమెంట్ లో ఉన్న మధిర జలంధర్ ను పరామర్శించి ఆయన ఆరోగ్యం పై విచారించి త్వరగా కోలుకోవాలని తగ్గు జాగ్రత వహించాలి అని ఎమ్మెల్యే సంజీవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడితూ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా సహాయం అందించాలని, అదేవిధంగా వారిని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు అని అన్నారు. టిడిపి సానుబాతులైన్ మధిర జలంధర్ కుటుంబం సభ్యులు వారిని కూడా పరామర్శ లో పార్టీలకు అతీతంగా మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శ చేయడం జరిగింది అని తెలిపారు.మధిర చిట్టిబాబు,బాబు, సురి, కౌన్సిలర్ నాగార్జున ఉన్నారు. ఈ సందర్భంగా లోటస్ అపార్టమెంట్ వాసులు ఎమ్మెల్యే సంజీవయ్య కు మద్దతు పలికారు.



# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆదర్శం కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి వారి జీవితాలకు వెలుగులు నింపిన డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలని టీటీడీ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, జగ్జీవన్ భవనం చైర్మన్ నల్లని బాబు పిలుపునిచ్చారు. బాబు జగ్జివన్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ భవన్లో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 177 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపప్రధానిగా, వివిధ శాఖల మంత్రిగా పని చేసిన జగ్జీవన్రామ్ సమ సమాజం స్థాపన కోసం నిరంతరం శ్రమించారని తెలిపారు. అలాంటి మహనీయుని ఆశయాలను ఆదర్శకంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భవనం ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సహాయ కార్యదర్శి గంగులయ్య, గురు శంకర్, బి.రాజు, మాసాల గోపి, ముకుంద, లోకనాథం, భవన్





కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ....**

భారత ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి శుక్రవారం టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బైరాగి పట్టెడలోని ఆయన విగ్రహానికి టిడిపి నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలను గుర్తుంచుకొని వారి అడుగు జనాల్లో నడిచి దేశానికి కీర్తి ప్రతిష్టలు కోసం యువత నడుం బిగించాలని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల వారికి వారు అందించిన సేవలు కొనియాడుతూ, వారి రాజకీయ జీవితకాలమంతా కూడా ప్రజాసేవకే అంకితం చేశారన్నారు. అలాంటి మహనీయుని జయంతిని జరుపుకోవడం మన కర్తవ్యంగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, గంగులయ్య, వాలముని, రాజారెడ్డి, సింగంశెట్టి సుబ్బ రామయ్య, సరోజమ్మ, భారతి, ఆనంద గౌడ్, సదాశివం, సత్తు మధుసూదన్ యాదవ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

### సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట తుమ్మూరు వద్ద జాతీయ రహదారి పక్కన తిరుపతి పార్లమెంటు పరిధిలో మేమంతా సిద్ధం సీఎం బస్సు యాత్ర సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని సూళ్లూరుపేట శాసనసభ్యులు పులివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం శాసనసభ్యులు కిలో పెట్టి సంజీవయ్య నివాసములో ఏర్పర్చిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల జీవితాలలో వెలుగు చూడాలని నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనందపడే విధంగా పార్లమెంటు స్థాయిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జన సముద్రాన్ని తలపించే విధంగా సభను విజయవంతం చేయుటకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ పెడితే 2000 మంది కూడా సభకు హాజరు కాని పరిస్థితి మనమంతా చూసామన్నారు. అదే జననేత జగనన్న మేమంతా సిద్ధం సభ కు ఒకటిన్నర లక్ష జనాభా రావటం ప్రజలు కళ్ళరా చూసారని ఆయన గుర్తు చేశారు. ప్రజల కోసం తపించే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మీ



అందరి చల్లని దీవెన ఉండాలని అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేగా మీ అందరి ఆశీర్వాదం కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. మాజీ ఎన్ టి సి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి. తిరుపతి జిల్లా వైసీపీ కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్. సచివాలయ రూరల్ జయశ్రీ కన్వీనర్ చదలవాడ కుమార్. మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక. వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. ముస్లిం మైనారిటీ జిల్లా సెక్రెటరీ కింగ్స్ జిలాని. కౌన్సిలర్ నాగార్జున. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ షబ్బీర్. సంజీవన్న యువసేన పట్టణ అధ్యక్షుడు వైసిపి ట్రేడ్ యూనియన్ కార్యదర్శి పొట్లపూడి రాజేష్. షేక్ రఫీ. శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గందపల్లి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజల రాత మార్చిన నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె. వాసు అన్నారు. చంద్రగిరి పట్టణంలో గురువారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కె వాసు మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రిగా దేశ ఉప ప్రధానమంత్రిగా బడుగు బలహీన వర్గాలకు ఇందులో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఆదర్శప్రాయుడు బాబు జగజీవన్ రావ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు పౌరులు ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలు చేయాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండటంతో పలువురు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు అమ్ములు, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పరమాల గోపి, ఆటో యూనియన్ అధ్యక్షుడు రామారావు , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వెంకటపతి మాదిగ, వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు వరముని, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉషా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షుడు బాదురు ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేంద్ర, టిడిపి యువ నాయకులు శ్రీపతి, హరి, శంకర్, దళిత నాయకులు భానుమూర్తి, మణికంఠ, రాజు, కత్తి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర ఉద్యమ సమరయోధ పోరాటంలో అనేక పోరాటాలు చేసి దళితుల హక్కుల కోసం దళిత మహిళల కోసం పోరాటాలు చేసి ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఇప్పుడున్నటువంటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులకు ఉన్నటువంటి హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. జగజీవన్ రావ్ భారతతొలి ఉపప్రధానిగా సమ సమాజ స్థాపన కై కృషి చేశారని దళిత నాయకులంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పురుషోత్తం, సిఐటియు నాయకులు ప్రవీణ్ కుమార్, రమేష్, రామలింగం, ధనంజయులు, ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల కోసం ఖజానా ఖాళీ చేసిన ఘనుడు జగన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను వైసిపి ప్రభుత్వం తన సొంత కాంట్రాక్టర్ల కోసం ముందుగానే 13 వేల కోట్లను డ్రా చేసి ఖజానా ఖాళీ చేసిందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటో తేదీన పింఛన్లు అందకపోవడానికి తెలుగుదేశం పార్టీ నేతలే కారణం అంటూ విరుద్ధ ప్రచారానికి తెరతీసారన్నారు. వాస్తవానికి ప్రభుత్వం వద్ద పింఛన్ల పంపిణీ చేయడానికి కావలసినంత నిధులు లేకపోవడం ఒక కారణమైతే, ఎన్నికల్లో ఓడిపోతామని ముందే గ్రహించి జగన్ ప్రభుత్వం చేసిన కుట్రగా చెప్పారు. మార్చి 31 వ తారీఖున బడ్జెట్ ముగించాల్సి ఉంటుందని, తదుపరి చర్యల కోసం ముందుగానే నగదును డ్రా చేసి పెట్టుకోకుండా విషయాన్ని ప్రతిపక్షాలపై నెట్టడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం వాలంటీర్లను పింఛన్ల పంపిణీలో వినియోగించద్దని సూచించడం కూడా జగన్ తన రాజకీయ స్వలాభానికి వాడుకున్నారన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నందు శుక్రవారం బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,మున్సిపల్ మేనేజర్, జై ప్రకాష్, పురపాలక సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ఆక్రమణను అడ్డుకున్న గ్రామస్తులు

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వెంకన్నపాలెం నుండి తిన్నెలపూడికి వెళ్లే రోడ్డు ఆక్రమణలను శుక్రవారం తిన్నెల పూడి గ్రామస్తులు అడ్డుకున్నారు. వెంకన్నపాలెం నుండి తిన్నెలపూడి గ్రామానికి 2.5 మీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. ఈ రోడ్డును వెంకన్నపాలెం కు చెందిన ఓ భూస్వామి తన పొలంలో కలుపుకోవడానికి సిద్ధపడ్డాడు. అందులో భాగంగా సుమారు అర కిలోమీటర్ జెసిపితో తన పొలంలో కలుపుకున్నాడు. సమాచారం అందుకున్న తిన్నెలపూడి గ్రామస్తులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని భూస్వామిని నిలదీశారు. అందుకు ఆ భూస్వామి తట పటాయించడంతో పనిచేస్తున్న డోజర్ కు అడ్డుగా నిలబడ్డారు. దానితో భూస్వామి పనులు నిలిపివేసి రోడ్డు నుంచి తీసిన మట్టిని మరలా డోజర్ తో యధాతధంగా మట్టి వేయడంతో తిన్నెలపూడి గ్రామస్తులు శాంతించారు.

**ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు:**

ఇది ఎలా ఉండగా భూస్వామి వెంకన్నపాలెం ప్రధాన రహదారి నుండి తిన్నెలపూడి గ్రామానికి వెళ్లే ఈ రోడ్డుకి కుడి భాగంలో దాదాపు పది విద్యుత్ స్తంభాల మెయిన్ లైన్ ఉంది. ఆ స్తంభాల దగ్గర మట్టిని పెకిలించి తీసివేయడంతో ఏ క్షణంలోనైనా ఆ స్తంభాలు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆ మార్గం గుండా వెళ్లేందుకు వాహన చోధకులు పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు ట్రాన్స్కో అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ స్తంభాల శాశ్వత మరమ్మతులు చేయించాలని తిన్నెలపూడి గ్రామస్తులు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుష్మా రెడ్డి ,సురేందర్ రెడ్డి ,సర్పంచ్ పెంచలయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



# యువతకు భవిత కరువైంది.. విదేశీ విద్య గల్లంతైంది !

### - ఉద్యోగ కల్పనకు టీడీపీ కృషి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** యువతంటే మార్పును ఆశించే నవతరం. అవకాశాలను అందిపుచ్చుకొని భవితకు బాటలు వేసుకునే శక్తి. తలుచుకుంటే ఏదైనా సాధించే ఆత్మవిశ్వాసం వారి సొంతం. చెడు వ్యసనాలకు బానిసై కొందరు పెడదోవపడుతున్నారు. మరికొందరు లక్ష్యం లేకుండా తమ విలువైన జీవితాన్ని పాడుచేసుకుంటున్నారు. యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వ సహకారం అవసరం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో యువతకు భవిత కరువైందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రామచంద్రాపురం మండలం, రామాపురం పంచాయితీ, దిగువ రామాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ఉమ్మడి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో తెలుగు యువతదే కీలక భూమిక అని పులివర్తి వినీల్ అన్నారు. టీడీపీ అధికారంలోకి రావాలంటే తెలుగు యువత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ఏ దేశంలో తెలుగు యువత ఉన్న దానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీనేనని చెప్పుకొచ్చారు. చంద్రగిరిలో యువతకు సరైన ప్రాధాన్యత లేకుండా చేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో 3 వేల మంది విదేశీ విద్య కోసం వెళ్ళారని తెలిపారు. చంద్రగిరి పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు లేని కారణంగా పక్క రాష్ట్రాలకు అన్నమో రామచంద్ర అని యువత తరలి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీ టెక్ చదివిన యువకుడు ఇటుక బట్టీలలో పనికి వెళుతున్నాడన్నారు. చంద్రబాబు నాయకత్వంలో యువత భవిష్యత్‌కు నా తండ్రి పులివర్తి నాని మార్గం కల్పిస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి వినీల్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, జేడీ జగన్, సోమురాయిల్ రాయల్,నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, రామిరెడ్డి, గిరిధర్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, ఎస్సీ నాయకులు రవి, చిరంజీవి, హరి, బండి విజయ్ కుమార్ రెడ్డి, బండి రమణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు జనార్దన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ అజాత శత్రువు బాబూ జగజ్జీవన్‌రామ్

**నాయుడుపేట మేజర్ న్యూస్:** మానవతావాదం, ఆదర్శవాదం వంటి పలు సద్గుణాలు కలిగిన మహోన్నత వ్యక్తి శ్రీ బాబూ జగజ్జీవన్ రామ్ అని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాయుడుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కౌన్సిలర్ నాగార్జున ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనం పై ఉక్కుపాదం మోపి, దేశ ప్రజలను సంఘటితం చేసిన గొప్ప దార్శనికులు ఆయన అని పేర్కొన్నారు. ఎంతో మందికి



మార్గదర్శకుడైన అజాత శత్రువు అని ఆయన కొనియాడారు. మొదటి మహిళా లోక్ సభ స్పీకర్ మీరా కుమార్ తండ్రి ప్రజానాయకుడు అయిన బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఆశాజ్యోతి. రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు. ప్రజలు ఆప్యాయంగా "బాబూజీ" అని పిలిచేవారని, శుక్రవారం వారి "జయంతి" సందర్భంగా ఆ మహావీరుడికి నమస్సుమాంజలు అర్పించుకుందామని పిలుపునిచ్చారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, పట్టుదల, వారు చేసిన త్యాగాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రజలు స్మరించు కోవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి. సచివాలయ అర్బన్ జేఏసీ కన్వీనర్ చదలవాడ కుమార్ .తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ సెక్రటరీ షేక్ జిలాని. కౌన్సిలర్ పాలేటి నాగార్జున. కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ ధారా రవి. కౌన్సిలర్ షేక్ షబ్బీర్. సంజీవన్న యువసేన అధ్యక్షుడు వైసిపి ట్రేడ్ యూనియన్ పోట్లపూడి రాజేష్. శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య. షేక్ రఫీ. సయ్యద్ ఇస్మాయిల్. రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మేకల వారి పల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం, ఎనిమిదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వమే మనిషికి అలంకారమని మంచి వ్యక్తిత్వం సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ చదివే ఉన్నతమైన, విలువైన సంపదని తెలియజేశారు. చదువు మానవ జీవితాలను మెరుగుపరుస్తుందని మంచి జీవితాన్ని అందిస్తుందని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి వారి కృషి పాఠశాల అభివృద్ధికి చేస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల విద్యాసామర్థ్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెటర్నరీ డాక్టర్ పవన్ కుమార్ విద్య మానవ అభివృద్ధికి మూల కేంద్రమని తెలియజేశారు. విద్యాభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం సరస్వతి పూజతో ప్రారంభమై ఎంతో వైభవంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పద్యాలు పాడడం విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన జరిగాయి ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమేష్ రెడ్డి, గ్రామ పెద్దలు చిన్న రెడ్డప్ప రెడ్డి, చిన్నపరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, కోలాటం కళాకారుల బృందము, క్లస్టర్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగమూర్తి, జగన్మోహన్ రెడ్డి, మోహన్, ఉపాధ్యాయులు నరహరి, నాగరాజు, విజయలక్ష్మి, మురళి, మండలంలోని సిఆర్పి బృందం, పాఠశాల ఉపాధ్యాయులు మల్లప్ప, ఆంజనేయులు, మారుప్ హుసేని భాష, అరుణ, మోహన కుమారి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

